ఉత్తమమైన రకము! చౌకధర!!
నిప్పు పెట్టెలు
మంచికమిమమతో "స్టాండర్డు" మరియు "ఖా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE

ఆంధ్రపత్రిక.

మహా చందనాది తైలము,
తలనొప్పి, శిరస్సూల, కండ్లకలకలు, పోగొట్టి మెదడకు చల్లదనము నిచ్చును
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు. ఏలూరు.

The Andhra Patrika, Madras, } Regd No 1118 Vol 34 No. 28 FRIDAY 2nd May 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

దేశవిభజన చర్చించడానికి రౌండుటేబిల్ సమావేశం

"దేశవిభజనజరిగేపక్షంలో అది సక్రమంగా సంపూర్ణంగా జరగాలి"

లీగ్ అధ్యక్షునికి ఉభయలాభాలూ ఉండరాదని డాక్టర్ రాజేంద్రప్రసాద్ అభిభాషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 "భారతదేశాన్ని విభజించడమేజరిగేట్లయితే అటువిభజన సంపూర్ణముగా ఏ లోపమూ లేకుండా జరగవలెను. పంజాబు, బెంగాలు రాష్ట్రాలను విభజించవలెను. ఏవిధమైన తగాయిదాలనున్ను అవకాశము లేకుండా చేయవలెను." అని రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడుడాక్టరాజేంద్రప్రసాద్ ఈరోజురాత్రి తన అభిప్రాయాన్ని వెల్లడించినాడు "సేనలను కూడా విభజించవలసివచ్చేట్లయితే వెంటనే విభజించడము మంచిది.

"పంజాబు రాష్ట్ర విభజనయూ ముస్లిం లీగ్ వారు లాహోరులో చేసిన తీర్మానానికి అనుగుణముగా ఉంది."

కాంగ్రెస్ కానీ, హిందువులు కానీ, సిఖ్కులుకానీ భారతదేశాన్ని విభజించవలెనని ఎన్నడూ కోరలేదు విభజనము అవసరము అని ముస్లింలీగ్ వారున్నూ జిన్నాయున్నూ గట్టిగా పట్టుబట్టినారు ముస్లిం లీగ్ వారు లాహోరులో సమావేశము అయి భారతదేశములో ముస్లిము ప్రాంతాలనూ ముస్లిమేతర ప్రాంతాలనూ విభజించవలెనని తీర్మానించినారు. భూమిమీద ఆయా (మతాలవారు) సంశ్లిష్టముగా ఉం

(3 వ పేజీ చూడుడు)

దేశవిభాగంరూఢియని మున్షీగారి సిద్ధాంతం

యూనియనురాష్ట్రప్రభుత్వ నిర్ణయ కమిటీలు

ఢిల్లీ, ఏప్రిలు 30. రాజ్యాంగపరిషత్తు యొక్క వ్యవహారక్రమనిర్ణయ కమిటీని వేదికను రాజ్యాంగపరిషత్తు సభవారు స్వీకరించి దాఖలుచేసికొనవలసినదిగా కోరుచు నేడు కే. యం మున్షీగారు ఉపన్యసించిన పందర్భములో యిలా అన్నారు: పంజాబురాష్ట్రవిభజనయున్నూ బెంగాలు రాష్ట్రవిభజనయున్నూ తప్పక జరిగి తీరును ప్రస్తుత రాజకీయ వ్యవహారపరిస్థితులను నేను గ్రహించిన విధమునుబట్టి చూడగా, ఈ రాజ్యాంగపరిషత్తువారు నూతన రాజ్యాంగవిధానమును తయారుచేయుటలో యావద్భారత దేశమునకై తయారుచేయ వక్కరలేదు.

యూనియనుప్రభుత్వ రాజ్యాంగవిధాన ముతయారుచేయుటకు 15 మందిసభ్యులుగల కమిటీని ఏర్పాటుచేయవలెనియు రాష్ట్రీయ రాజ్యాంగవిధానమును తయారుచేయుటకు 25 మంది సభ్యులుగల కమిటీని ఏర్పాటుచేయవలెనియు మున్షీగారొక తీర్మానమును ప్రతిపాదించిరి. ఈ తీర్మానము సభలో ఆమోదింపబడెను.

పరిషత్తు వ్యవహారక్రమణిక పరిషత్సభ్యులు స్వీకరించి తమ రికార్డులలో నమోదు చేసికొనవలెనని కోరుచున్నాను. దేశములోని రాజకీయరంగంలో ఎప్పటికప్పుడు అనేకమార్పులు జరుగుచుండుటవల్ల అందు మూలంగా యీ పరిషత్తుయొక్క కార్య

(3 వ పేజీ చూడుడు)

ఈ నెల రెండవవారంలో ఏర్పాటు చేయడానికి వైస్రాయి సన్నాహాలు

నెహ్రూ, పటేల్, బల్దేవ్ సింగ్, జిన్నా, లియాఖత్ అలీఖాన్ గార్లకు ఆహ్వానం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 రాజప్రతినిధి తలపెట్టిన నాయకుల సమావేశము మే మాసము రెండోవారములో జరగవచ్చునని అనుకొంటున్నారు. ఈ సమావేశములో సర్దార్ వల్లభభాయి పటేలు, పండిత జవాహర్‌లాల్ నెహ్రూ, మహమ్మదాలీజిన్నా, లియాకత్ అలీఖాన్, బలదేవసింగు పాల్గొంటారు. ఆయా అభిప్రాయ భేదాలను పోగొట్టుకొని భారతదేశ విభజనము ఏ పద్ధతులలో జరగవలెనే విషయము నిర్ధారణ చేసేటందుకు ఈ సమావేశము జరుగుతుంది. ముస్లిములు అధిక సంఖ్యాకులుగాఉన్న ప్రాంతాలను విడగొట్టవలెనే సిద్ధాంతాన్ని నాయకులు అంగీకరించినారని తెలుస్తూ ఉంది. ముస్లిములు అధిక సంఖ్యాకులుగాఉన్న ప్రాంతాలు అనగా ఏ ప్రాంతములో ముస్లిములు నూటికి 51 మంది ఉంటారో అప్రాంతాలని తెలుసుకోవలెను. అయితే ఆ యా ప్రదేశాలను తాలూకావారీగా నిర్ణయము చేయడమా, జిల్లావారీగా నిర్ణయముచేయడమా అనే విషయము నిర్ధారణ చేయవలసి ఉంది. ఇంకా కేంద్రప్రభుత్వమువారి అసెట్లు లయబిలిటీలు (ఆస్తిపాస్తులు)న్నూ ఉద్యోగస్తుల విభజనయున్నూ దేశరక్షక సేవను గురించిన్నీ ఆ యా విషయాలు పరిష్కారము చేయడమున్నూ యీ సమావేశములోనే కావచ్చును. ఆరంభములో దండు అంతా ఏకముగా ఉండవలెనని కొందరు యిక్కడ అభిప్రాయపడుతున్నారు లీగువారు ఇందుకు ఒప్పుకొనేటట్లుగా కనుపించడములేదు. ఈసమస్యలతో పాటు తాత్కాలికప్రభుత్వము విషయముకూడా పరిష్కారము కావలసిఉంది. ఇప్పుడు ఉన్న తాత్కాలికప్రభుత్వము ఇకముందు ఉండదనే విషయము రూఢి. హిందూస్తాన్‌కు కేవలము కాంగ్రెసు ప్రభుత్వమున్నూ పాకిస్తాన్‌కు కేవలము లీగుప్రభుత్వమున్నూ ఏర్పడుతుంది. వారు వారు ఏ ఏ విధముగా ప్రభుత్వాలను నడుపుతారో ఏ ఏ విధముగా సహకరిస్తారో అనే విషయము ఉత్తరత్రా చర్చించవలసి ఉంటుంది.

గాంధిజీ వైస్రాయిని కలుసుకోవచ్చు

కలకత్తాపరిస్థితి పరిశీలించే సూచన

న్యూఢిల్లీ, మే 1. గాంధిజీ వైస్రాయిని బహుశా కలుసుకోవచ్చుననీ, కలకత్తా మతకలహాలను గురించి తనకువచ్చిన వర్తమానాలను వైస్రాయికి తెలియజేయవచ్చుననీ ఇండియన్, అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

ఢిల్లీకి రాక

మహాత్ముడు ఆయన పరివారము యీ ఉదయం ఢిల్లీ చేరారు. సాదర్ స్టేషనులోనే దిగి, కారులో హరిజనవాడకు వెళ్లారు ఆచార్యకృపలానీ, రాజకుమారీ అమృతకౌర్, మజీదన్, పటేల్ కన్య, బ్రజ్‌కృష్ణ చాందీవాలాగారలు స్టేషన్‌కు వెళ్లి గాంధిజీకి స్వాగతం చెప్పారు.

పాలస్తీనా సమస్య

ఐక్యరాజ్య సమితి సారధ్యసంఘంలో చర్చ

యూదు ప్రతినిధులకు అసఫ్‌ఆలీ విజ్ఞప్తి

న్యూయార్కు, ఏప్రిల్ 30 ఐక్యరాజ్యాంగసమితి సారథ్య సంఘం ఈ రోజు పాలస్తీనా విషయమై అరబ్ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను చర్చించడానికి సమావేశమైంది ప్రారంభంలో భారతీయ ప్రతినిధి అసఫ్ ఆలీగారు పాలస్తీనా చర్చలో పాల్గొనవలసిందంటూ యూదులకు ఒక విజ్ఞప్తిచేశారు. "నిన్నటి ఈ రోజుకూడా మనం కథానాయకుణ్ణి వదలి నాటకం నడుపుతూఉన్నాం. మనం ఎవరి వాక్కుల విచారించడానికి సమావేశమైనామో ఆ ప్రజలు ఏరి? ఈ సమస్యలో అత్యంతశ్రద్ధ అనేకుల యూదు ప్రతినిధులు ఏరి?" అని అసఫ్ ఆలీగారు ప్రశ్నించారు.

భారతదేశంలోనూ, ఆఫ్ఘనిస్తాన్, లోనూ యూదులు చాలామంది ఉన్నారనీ, భారతీయులు వారిని చాలా గౌరవంగా చూస్తూఉంటారనీ అసఫ్‌ఆలీగారు చెప్పారు

అరబ్ ప్రతిపాదనకు సభ్యులు పలువురు ఎదిరించారు. ఈ తీర్మానం వీగిపోయేటట్లే కన్పిస్తున్నది.

పాలస్తీనాపై బ్రిటిషు ప్రాజాపత్యానికి స్వస్తిచెప్పి స్వతంత్ర రాజ్యంగా పరిగణించాలన్నదే అరబ్ రాజ్యాల ప్రతిపాదన.

(2 వ పేజీ చూడుడు)

"ఇండియా కార్యదర్శిశాఖ ఉద్యోగులకు పరిహారం బ్రిటిష్‌ప్రభుత్వమే చెల్లించుకుంటుంది"

అధికారదత్తతానంతరం అఖిలభారత సర్వీసుల భవిష్యత్తు గురించి కామన్సులో అట్లీప్రకటన

లండన్, ఏప్రిల్ 30 వచ్చే సంవత్సరం జూన్‌లోగా భారతీయులకు అధికారం అప్పగించివేయడానికి బ్రిటిషు ప్రభుత్వం కావించిన నిర్ణయాన్ని అనుసరించి ఇండియన్ సర్వీసులలోంచి విరమించుకొనవలసివచ్చే యూరోపియ అఫీసర్లకున్నూ, కొందరు భారతీయ ఆఫీసర్లకున్నూ నష్టపరిహారం ఇవ్వబడుతుందని, ఇవ్వవలసిన బాధ్యత బ్రిటిష్‌ప్రభుత్వానిదే నని అంగీకరిస్తూనూ కామన్సుసభలో నేడు ప్రధాని క్లెమెంటు అట్లీ బ్రిటిషు ప్రభుత్వం తరఫున హామీ ఇచ్చాడు.

ఇచ్చే నష్టపరిహారం, ఉద్యోగి ఎన్ని ఏళ్లు కొలువుచేశాడు, అన్నదానిమీద ఆధారపడి ఉంటుంది. 5 ఏళ్ల పాటు ఉద్యోగం చేసినవారికి 2,500 పౌన్లూ 16, ఏళ్లు కొలువుచేసినవారికి 8 వేల పౌన్లూ పరిహారం ఇవ్వబడుతుంది; దరిమిలాను పరిహారం క్రమంగా తగ్గిపోతుంది. 31 ఏళ్ల సర్వీసు చేసినవారికి 500 పౌన్లు మాత్రమే నడుతుంది అంతకంటె కూడా ఎక్కువకాలం సర్వీసు చేసినవారికి పరిహారం అపేక్షవ్వబడదు. స్టేట్ కార్యదర్శి ఉద్యోగుల కివ్వవలసిన నష్టపరిహారం విషయమై ప్రధాని క్లెమెంట్‌అట్లీ కామన్సు సభలోనూ, లిస్టోవెల్ ప్రభువు ప్రభువుల సభలోనూ ఏక సమయావ ప్రకటన గావించిరి.

ఈ ప్రకటనలోని విశేషాంశాలిని

అనుభవ శాలులయిన ఉద్యోగులను పోగొట్టుకో గూడదని తాము అభిప్రాయపడుతున్నామనీ, అధికారదత్తత అనంతరం భారత ప్రభుత్వం కింద ఉండిపోయి యథాప్రకారంగా పనిచేయడానికి నమ్మతించే అనుభవజ్ఞులైన ఉద్యోగులకు ఇప్పటి స్కేళ్ల ప్రకారమే జీతబత్తాలు పింఛన్లు

(2 వ పేజీ చూడుడు)

పంజాబ్ విభజన అనుకున్నదానికంటే త్వరగా జరుగుతుంది

మాస్టర్ తారాసింగ్ ప్రకటన

లాహోరు, ఏప్రిల్ 30 "పంజాబు విభజన మనము ఊహించగలదానికంటె ముందే జరుగవచ్చును" అని సిక్కుమహానాయకుడు మాస్టర్ తారాసింగు నేడు పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు చెప్పెను. దేశములో పాకిస్తాను యేర్పడే యెడల పంజాబువిభజన తప్పనిసరియగునని ఉన్నత ప్రభుత్వోద్యోగీయ వర్గములద్వారా నాకు తెలియుచున్నది. దాదాపు ఒక మాసములోపుగా పంజాబులో అధమపక్షము రెండు ప్రాంతీయ మంత్రివర్గములు పనిచేయుచుండును. పంజాబురాష్ట్రములో గవర్నరుపాలనమును అంతమొందించుటకు ఆచరణయోగ్యమైన పరిష్కార మిదియొక్కటియే. లార్డు మౌంటుబాటను భారతసమస్యను అవగాహన చేసికొనియున్నాడు. దేశమును రక్తపాతమునుండి రక్షించుటకు పరిష్కారమార్గము కనుగొనవలసిన ఆయన త్రికరణశుద్ధిగా ప్రయత్నించుచున్నాడు అని మాస్టర్ తారాసింగుగారు నుడివిరి. (ఆ. ఆ. ప్రె.)

బెంగాల్ విభజనపై కాంగ్రెస్ కార్యవర్గానికి నివేదిక

కలకత్తా, ఏప్రిల్ 30 బెంగాలు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీవారు, బెంగాల్ విభజన గురించిన్నీ, రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితీ, మత కలహాస్థితి గురించిన్నీ ఒక నివేదిక తయారు చేశారు. ఈ నివేదిక కాంగ్రెస్ కార్యవర్గానికి దాఖలు చేయబడుతుంది కాంగ్రెసుపార్టీవారు తయారుచేసిన ఈ నివేదికనూ, బెంగాలు విభజన గురించి ఇతర ప్రజాసంఘాలు తయారుచేసిన నివేదికలనూ, బెంగాలు రాష్ట్రకాంగ్రెస్ కమిటీ కార్యదర్శియైన శ్రీ శరద ముఖర్జీగారి చేతికిచ్చి పంపుకున్నారు.

పాట్నానుండి గాంధీజీ వెంట ఢిల్లీ వెళ్తున్న డా॥ అమియ చక్రవర్తి గారు, తాను ఢిల్లీలో మకాముచేయనున్న కొద్ది రోజుల్లోనూ, సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూ గారలను కలుసుకొని, వారికి బెంగాలు పరిస్థితినిగురించి సమగ్రంగానివేదించి, బెంగాల్ విభజన విషయమై సవివరంగా చర్చిస్తారని తెలుస్తుంది.

ఐక్యరాజ్యసమితి భద్రతామండలి

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 30 ఐక్యరాజ్యభద్రతామండలి చాంగరీ సభ్యత్వంలోనికి పెట్టిన దరఖాస్తునుగురించి చర్చించడానికి గత రాత్రి సమావేశమైంది. సభ్యత్వ సంఘానికి సమితి, ఈ దరఖాస్తును పంపింది.

బెంగాల్, పంజాబురాష్ట్రాలను విభజించడానికి వీల్లేదని జిన్నా హెచ్చరిక

ముస్లింలు అధికంగాఉన్న ఆరు రాష్ట్రాలూ చేరి పాకిస్థాన్ ఏర్పడాలని లీగ్‌అధ్యక్షుని కోరిక

న్యూఢిల్లీ, ఏప్రిలు 30 "పంజాబు బెంగాలు రాష్ట్రాలను విభాగముచేయవలెనని కోరడము చాలాదుష్టమయినపద్ధతి కేవలము కాగ్పణ్యముతో కచ్చతోఅనిధముగా కోరుతున్నారు" అంటూ ముస్లిములీగు అధ్యక్షుడు మహమ్మదాలీ జిన్నా ఈరాత్రి ఒక ప్రకటనను చేసినాడు.

"రాజప్రతినిధికానీ, సార్వభౌముని ప్రభుత్వమువారుకానీ యీవల పడిపోయి హారతప్పిదము చేయరని నేను విశ్వసిస్తున్నాను."

"ఆరురాష్ట్రాలతో పాకిస్తాన్ ను ఏర్పాటుచేయవలెను. అప్పుడు పాకిస్తాన్ ప్రభుత్వానికిన్నీ, హిందూస్తాన్ ప్రభుత్వానికిన్నీ అధికారాన్నియిచ్చివేయవలెను"

విభజనమునాంటే దేశరక్షకదండును కూడావిభజించవలెను ఈవిభజనమునాంటా 1948 జూన్ లోపల పాధ్యము అవుతుందని నా అభిప్రాయము. ఈ విభజన అయిన తరువాత పాకిస్తాన్ రాష్ట్రాలున్నూ, హిందూస్తాన్ రాష్ట్రాలున్నూ సర్వస్వతంత్రముగా సర్వాధికారాలతోనూ ఉండవలెను ఇది ఖచ్చితమయిన పద్ధతి ఇదే భారతదేశ రాజ్యాంగ సమస్యా పరిష్కారానికి ఆచరణయోగ్యమయిన పద్ధతి.

జిన్నాప్రకటన పూర్తిసారం

హిందువులు-ముస్లిములు అనే రెండు జాతులుఉన్నవి అనే ముస్లిములీగు సిద్ధాంతానికి అత్యంత ప్రాముఖ్యము అయిన విషయము. ఈసిద్ధాంతాన్నిబట్టి ముస్లిము జాతి నివసించేటందుకున్నూ, ముస్లిములు అధిక సంఖ్యాకులు నివసిస్తూఉన్న ప్రదేశాలనున్నూ ముస్లిము జాతీయ రాష్ట్రాలుగా చేయవలెనని ముస్లిములీగువారు కోరినారు. ఇందుకు ఆరురాష్ట్రాలు— పంజాబు, సరిహద్దురాష్ట్రము, సింధు, బెలూచిస్తాన్, బెంగాలు, అస్సాము అనే ఆరు రాష్ట్రాలలో ముస్లిములు అధిక సంఖ్యాకులు నివసిస్తూఉన్నందువల్ల వీటిని ముస్లిము జాతీయరాష్ట్రాలు అనడము

(2 వ పేజీ చూడుడు)

నిర్బంధించి, మోసంచేసి మతం మార్పించరాదు

రాజ్యాంగపరిషత్‌లో ప్రాథమికహక్కులపై చర్చ

న్యూఢిల్లీ, మే 1: రాజ్యాంగ పరిషత్తు సభ్యులు ఈ వుదయం పౌరుల మతస్వాతంత్ర్యానికి సంబంధించిన క్లాజును (ప్రాథమిక హక్కుల నివేదిక) ఏ విధమైన చర్చ జరపకుండానే ఆమోదించారు.

నివేదికలో పొందుపరచిన క్లాజుకు కె. ఎం. మున్షీగారు ప్రతిపాదించిన సవరణను సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు ఆమోదించారు.

సవరణచేసిన ఈ క్లాజు ఈవిధంగా వున్నది "ఆత్మస్వాతంత్ర్యాన్ని కలిగి వుండడానికి అందరికీ హక్కు వున్నది. ప్రజాశాంతికి, నైతిక ప్రవర్తనకు, ఆరోగ్యానికి భంగంకాని పద్ధతిలో యథేచ్ఛగా ఏ మతాన్నైనా అనుసరించడానికి ఆ మతాన్ని ప్రచారంచేయడానికి అందరికీ అధికారం వున్నది. కృపాధారణను సిక్కు మతాచారంలో ఒక భాగంగా ఎంచడమవుతుంది. ఆర్థిక, ద్రవ్య, రాజకీయ కార్యకలాపాలకు చెందిన హక్కులను పైవెచ్చిన హక్కులలో చేర్చలేదు. మతాచారాలకు సంబంధించిన ప్రత్యేక

2 వ పేజీ చూడుడు

నవకాళీ పరిస్థితి

గాంధిజీతో సయ్యద్‌మహ్మద్ సంభాషణలు

పాట్నా, ఏప్రిల్ 30 బీహార్ అభివృద్ధిశాఖామంత్రి సయ్యద్ మహమ్మద్ గారు బెంగాలు పర్యటనం ముగించుకొని ఈ రోజు ఉదయం కలకత్తా నుండి ఇక్కడికి వచ్చారు. వెంటనే గాంధిమహాత్ముణ్ణి కలుసుకొని తూర్పు బెంగాలు పరిస్థితులను వివరించి చెప్పారు తాను బెంగాలు ప్రధాని సురవర్దీతో జరిపిన సంప్రతింపుల వివరాలనుకూడా మహమ్మద్‌గారు గాంధిజీకి నివేదించారు. గాంధిజీ ఢిల్లీకి బయలుదేరి వెళ్తూఉండగా డా॥ మహమ్మద్, ఆర్థిక మంత్రి అనుగ్రహనారాయణ సిన్హాగార్లు స్టేషనుకు వచ్చి వీడ్కోలు ఇచ్చారు.

శాంతి ఒడంబడికలు

ఇటలీ, హంగరీ, రుమేనియా, బల్గేరియా, ఫిన్లాండ్ శాంతి ఒడంబడికలను బ్రిటిషు ప్రభుత్వం ఆమోదించింది. ఆ రాజ్యాలు చతుష్టయంలో ఈ ఒడంబడికల ఆమోదించిన మొదటిదేశం బ్రిటన్.

నాంకింగ్, ఏప్రిల్ 30 క్రిందటి మూడు మాసాల్లోనూ చైనా ప్రభుత్వ సైనిక పరిస్థితి చాలా అభివృద్ధి అయిందని ప్రభుత్వ ప్రచారక శాఖాధికారి ప్రకటిస్తున్నాడు.

భారత లక్ష్మీ బ్యాంకులి॥
హెడ్డాఫీసు-మచిలీపట్నం.
బ్రాంచీలు-కాకినాడ, గవర్నరుపేట (బెజవాడ), రామారావుపేట (కాకినాడ) బొబ్బిలి, బెజవాడ, గుడివాడ, గూడూరు, నరసాపురం, నూజివీడు, రాజోలు.
మద్రాసు 15-ఎ, ఆర్మీనియన్ వీధి,
వైర్కాన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్సు - రాజా ఆఫ్ బొబ్బిలి, K. C. I. E.,
సీజన్ డిపాజిట్లు
8 మొదలు 6 నెలల వాయిదాలో, 30-9-47 తేదికి మించకుండా
సాలుకు 8% మొదలు 8¼% వడ్డీతో అన్నిబ్రాంచీలలోను అంగీకరించబడును.
వివరములు ఏ బ్రాంచీలోనైనను తెలిసికొనవచ్చును.

ఒరిజినల్ యాళిమార్క్ వజ్రములు
REGISTERED TRADE MARK
గంగోసు వజ్రములలో అర్హనా వజ్రములు & యాళి స్టార్ దొరుకును.
చేయువారు
శ్రీ వెంకటదాసు & కో శ్రీరావు & సన్సులవర్సులు.

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ వైశాఖ శు॥ ద్వాదశి
1947 సం॥ మే 2-శుక్రవారం
శు॥ ద్వాదశి ప 9-50 ఉ॥ ఉ 6.31 కర్కి॥ పం ప 3-2 ల 4-39 కు.
శు॥ త్రయోదశి మే 3 శనివారం
శ॥ త్రయో॥ ప 9-33వా॥ ప్త ఉ 6-52వ॥ కర్కి॥ పం ప 3-8 ల 4 47 కు.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ వైశాఖ శు॥ ద్వాదశి
శుక్రవారము

ఇండియా మంత్రి ఉద్యోగములు

ఇండియామంత్రి ఉద్యోగులను వారిని నిలుపుదలచేయ దలచుట భారతదేశముపై బ్రిటను ఆధిపత్యము వదలుకొన నిశ్చయించిన దనుటకు దృఢనిదర్శనమని పండిత జవహరిలాలు నెహ్రూ అ. భా. కాంగ్రెసు సమావేశమునందు చెప్పియుండెను. కొంత కాలముక్రిందట ఇండియా ఉపమంత్రి ఆర్థరు హెండరసన్ ఈ దేశమునకు వచ్చి భారతదేశీయాంగ సభ్యుడైన సర్దార్ పటేలుతో అధికార వప్పగింతమూలమున ఈ ఉద్యోగుల స్థాయిలో వచ్చు మార్పునుబట్టి పరిహారమిచ్చే విషయమును గురించి సంప్రతింపులు జరిపియుండెను. భారతప్రభుత్వము ఏవిధమైన పరిహారము ఇవ్వనవసరము లేదని సర్దార్ పటేలు ఘంటాపథముగ తెలియజేసెను.

భారతస్వాతంత్ర్య ప్రసక్తి ఎపుడు వచ్చినను ఈ ఉద్యోగుల సమస్య ప్రాధాన్యమునకు వచ్చుచుండెడిది. అధికారము వప్పగింత జరుగుటమూలమున వారి ఉద్యోగములు అంతరించునను భావమునుబట్టి, వారికి భారతదేశముయెడ భక్తిశ్రద్ధ లుండవలెననునది ప్రాధాన్యము కాదని వ్యక్తమగుచున్నది. బుధవారమునాడు బ్రిటిషుప్రభుత్వము చేసిన ప్రకటన, ఈ తెగకు చెందిన భారతీయ ఉద్యోగులు తమకు గల స్వదేశాభిమానమునుబట్టి భారత ప్రభుత్వసేవలో నుండ కోరవచ్చునని, అట్టి వారికి పరిహారము ఇవ్వనక్కరలేదనుటలో పై విషయము వ్యక్తమగుచున్నది. 'అధికార వప్పగింత జరిగిన తరువాత కూడ భారతప్రభుత్వ సేవలో ఉండదలచిన వారికి, ఇపుడమలులో ఉన్నజీతముల నివ్వదలచి, కానివారికి పరిహారమివ్వదలచకపోవుట సమంజసమైన నిర్ణయము. అలా ఉండదలచిన బ్రిటిషు ఉద్యోగుల హక్కులకు భంగము కలుగకుండుటకుగాను అధికార వప్పగింత మూలకముగా భారత, బ్రిటను చేసికొనుఒడంబడికలో ఏర్పాటుచేసికొనుట జరుగునని రాజప్రతినిధి ప్రకటనతెలుపుచున్నది. ఒకవేళ వారు ఉద్యోగకాలపరిమితి పూర్తి కాకమునుపే విరమించుట జరిగిన మిగిలిన కాలవ్యవధికి దామాయిషా ప్రకారము పెన్షను పరిహారము భారతప్రభుత్వము ఇవ్వగలదు. అంతేకాని బ్రిటను ఆధిపత్యముతో ఉద్యోగమునుండి విరమించుకొనదలచిన వారికి భారతదేశము ఏమీ ఇవ్వవలసిన బాధ్యతలేదు.

ఈ ఉద్యోగులలో భారతీయులైనవారికి, స్వదేశప్రభుత్వ సేవలో నుండు కారణముగానూ ఇప్పటికన్న అభివృద్ధి కరమైన అవకాశములు కలుగవచ్చునుకాబట్టి వారికి పరిహారము మొదలయినవి ఉండవని తెలియజేయబడినది. ఇపుడున్న జీతములు, సదుపాయములు ఉండగలవు. అయితే మూడు సందర్భములలో మాత్రము వారికి కూడ పరిహారము ఇచ్చుటకు నిర్ణయింపబడినది. పరిహారమివ్వవలసిన బాధ్యత బ్రిటిషుప్రభుత్వము దైనప్పటికీ, భారతప్రభుత్వము కోరినప్పటికీ కూడా, ఇవ్వబడిన ఉద్యోగములు తృప్తికరముగ లేవని చెప్పినంత మాత్రమున, పరాయివారైన బ్రిటిషు ఉద్యోగులతో పాటుగ ఎంచుట సంతసింపదగిన విషయము గాదు. స్వదేశసేవ ప్రాథమిక ధర్మమని వారు గుర్తించునట్లు చేయుటలేదు. అంతేకాక భారతప్రభుత్వ వ్యవహారకాండకు అనుభవజ్ఞులగు వారుండవలెననుచూ పైవిధముగ చెప్పుట సంతృప్తికరమైన విషయముకాదు. సైన్యమునందున్న ఇండియామంత్రి ఉద్యోగులకు కూడ సివిల్ ఉద్యోగుల విషయమున చేసిన పద్ధతినే అనుసరించిరి. భారతప్రభుత్వము వారికికూడ దామాయిషా ప్రకారము పెన్షనుయివ్వ అంగీకరించినది.

అధికార వప్పగింత జరిగిన తరువాతకూడ అనుభవజ్ఞులగు ఉద్యోగుల ఆవశ్యకతను గమనించి ప్రస్తుతమున్న పరతుల మీదనే ఉంచుకొనుటకు భారతప్రభుత్వము ఇష్టము చూపినది. దానిని గమనించి ఈ ఉద్యోగులు భారతప్రభుత్వ కొలువులో ఉందురని ఆశించవచ్చును. అంతేకాక రాజప్రతినిధి సూచించినట్లు నూతన భారతప్రభుత్వము దేశక్షేమమునకు శ్రేయస్కరమైన విధమున బ్రిటనుతో స్నేహసంబంధ ముండువిధమున, అధికారమును వహించుటకుకూడ తోడ్పడవలసియున్నది.

వివిధ రాష్ట్రాలకు రానున్న భారతీయ గవర్నర్లు

(స్వకీయవిలేఖరి)

కరాచి, ఏప్రిల్ 29: బ్రిటిషువారు భారతదేశంనుంచి వైదొలగేళ్లుండు, ఆయా రాష్ట్రాలకు ఎవరిని గవర్నర్లుగా నియమించి పోతారు అన్న విషయమై అప్పుడే ఊహాగానం బయలుదేరింది. ఈ క్రింద పేర్కొన్నవారు గవర్నర్లుగా నియమించబడవచ్చునని అనధికార వర్గాలు ఊహిస్తున్నవి.

సింధు : సర్. గిరిజా శంకర్ బాజ్పాయ్.
బొంబాయి : సర్. జోసెఫ్ భోర్.
సి. పి. : సర్ దాతార్ సింగ్.
మద్రాసు : సర్ ఆశోక్ రాయ్.
బెంగాల్ : సర్ రామస్వామి ముదలియార్.
బీహార్ : డా॥ బి. ఆర్. అంబేద్కర్
యు. పి. : సర్ మహమ్మద్ ఉస్మాన్
పంజాబ్ : సర్ పాయ్యాల్ రంగనాథన్
సరిహద్దు : సర్ ఆర్థర్ దభాల్.

సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వ యంత్రాన్ని భారతీయుల సారథ్యానికి అప్పగించి వేయాల్ని ఆతురతతో రాజప్రతినిధి 1948 వ సంవత్సరం ప్రవేశించక మునుపే వీరిలో కొందరిని పదవీ స్వీకారం చేయవలిందిగా ఆహ్వానించ వచ్చును.

అస్సాం, ఒరిస్సా రాష్ట్రాలకు లోగడనే భారతీయ గవర్నర్లు నియమింపబడియున్నందున ఈ రెండు రాష్ట్రాలను పైన చెప్పిన జాబితాలో పేర్కొనలేదు.

ఢిల్లీలో భూకంపం

న్యూఢిల్లీ, మే 1 : తెల్లవారితే గురువార మనగా ఏప్రిల్ 30 వ తేదీ రాత్రి 12-45 గంటలకు ఢిల్లీలో స్వల్పంగా భూమి కంపించింది.

జిన్నా హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

అయింది. ఇందువల్ల మిగతా భారతదేశము అనగా బ్రిటిషుభారతదేశపు సీర్ణములోము క్కాలుభాగముహిందూస్తాన్‌కు ఉంటుంది

ఇప్పుడు పంజాబు బెంగాలురాష్ట్రాల విభజన అనేది సత్సంకల్పముతో తలపెట్టిందికాదు. కేవలము దురుద్దేశముతో తలపెట్టింది. కేవలము కార్పణ్యమువల్లనూ కచ్చవల్లనూ ఈ విధముగా విభాగాలు చేయవలెనంటున్నారు. బ్రిటీషు ప్రభుత్వమువారినీ రాజప్రతినిధినీ ఇంకా చిక్కులపాలు చేయడానికిన్నీ శిరచ్ఛిన్నమయిన పాకిస్తానో పురుగుపట్టి ఛిన్నాభిన్నములయిపోతూఉన్న పాకిస్తానో ముస్లిములకు లభ్యము కాబోతూఉందని ముస్లిములను మభ్యపెట్టడానికిన్నీ ఈ విధముగా కోరుతున్నారు. ఇందుకు పంజాబు బెంగాలు రాష్ట్రాలలో ఉంటూఉన్న అల్పసంఖ్యాకులయిన హిందువులు తమ తమ రాష్ట్రాలను విడగొట్టివేయమని కోరుతున్నారనడముకన్నా సబబు అయిన కారణము చెప్పలేకుండా ఉన్నారు. వారివారినే వారివారి రాష్ట్రాలలో రెండు తునకలుగా చేయబోతున్నారని వారికి తెలియడము లేదు. ఆరు విశాలరాష్ట్రాలలో హిందువులకు ఉంటవి. పాకిస్తాన్ రాష్ట్రాలలో అల్ప సంఖ్యాకులయిన హిందువులు కోరినారన్నంతమాత్రానికి బ్రిటీషు ప్రభుత్వమువారు ఈ విభాగానికి పూనుకోరాదు. ఏమంటే ఈ విధముగా విభాగము చేసేట్లయితే తక్కిన అన్ని రాష్ట్రాలలోనూ ఇదేమాదిరిగా విభాగము చేయవలసివస్తుంది. అట్లా విభాగము చేయడము ప్రమాదకరము. రాష్ట్రాలను ఎక్కడికక్కడ విడగొట్టి అనేక ముక్కలుగా చేయవలసి వస్తుంది. ఆవిధముగా చేయడముతో యిప్పటికన్నా ప్రమాదకరమయిన పరిస్థితులు ఏర్పడుతవి. రాజ్యాంగ నిర్వహణము, ఆర్థికవ్యవస్థ, రాజకీయ జీవితము ధ్వంసము అయిపోతుంది. ఇప్పటికి ఒక శతాబ్దమునుంచీ కట్టుకొనివచ్చి నేటికి స్వతంత్ర రాష్ట్రాలుగా ఉన్న పద్ధతిఅంతా కూలిపోతుంది.

దేశాన్ని పాకిస్తాన్‌గా విభజించడానికిన్నీ, ఆయా రాష్ట్రాలను ముక్కలు ముక్కలుగా విడగొట్టివేయడానికిన్నీ చాలా తేడాఉంది. రాజప్రతినిధి కానీ బ్రిటీషు ప్రభుత్వము వారు కాని ఈవలలోపడి ఘోరమయిన తప్పిదము చేయరని నేను నమ్ముతూఉన్నాను.

పాకిస్తాన్‌నుంచి అల్ప సంఖ్యాకులైన హిందువులు హిందూస్తాన్‌కు వెళ్లిపోవచ్చును. అదేవిధముగా హిందూస్థాన్‌లో ఉండే ముస్లిములు పాకిస్తాన్‌కు వెళ్లిపోవచ్చును. ఎప్పుడో ఒకప్పుడు జనాభా పరటాతప్పదు. ఈ విషయము పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తువారున్నూ హిందూస్తాన్ రాజ్యాంగ పరిషత్తువారున్నూ చర్చించి నిర్ణయించవచ్చును. ఆ తరువాత హిందూస్తాన్ ప్రభుత్వమువారు నూ పాకిస్తాన్ ప్రభుత్వమువారున్నూ జనాభాను పరటాచేయడము ఎప్పుడు ఎక్కడ ఏవిధముగా సాధ్యము అయితే ఆవిధముగా అమలుపరచవచ్చును.

స్నేహభావముతో పరిష్కారము కాకుండా అడ్డంకులు గలుగచేయడము చిక్కులు పెట్టడము, ఆటంకపరచడము కాంగ్రెసు ప్రచార ప్రధానోద్దేశము. బెంగాలులో హిందూ మహాసభవారినీ పంజాబులో సిఖ్కులనూ కాంగ్రెసువారు రెచ్చగొట్టి లేతీనారు. కాంగ్రెసు పత్రికలు సిఖ్కులకు అపోహలు కలగచేసి రెచ్చగొడుతున్నవి.

పంజాబును విభజించడమువల్ల సిఖ్కులకు లాభము ఏమీ ఉండదు. సిఖ్కు సంఘము రెండుముక్కలు అయిపోతుంది. వారు అనుకొన్నట్లుగా పంజాబును విభజించేట్లయితే సిఖ్కులు సగముకన్నా ఎక్కువమంది పాకిస్తాన్‌లో ఉండిపోతారు. ముస్లిములీగువారు చెప్పిన పాకిస్తాన్‌లో వారు ఒకపెద్దమైనారిటీగా ఉంటారు. వారికి ఒక విశిష్టస్థానము ఉంటుంది. వారి సహేతుకమయిన కోర్కెలను మేము ఎల్లప్పుడున్నూ మన్నిస్తూనే ఉన్నాము.

ఇందుకుతోడుగా బ్రిటీషుప్రభుత్వమువారు ఫిబ్రవరి 20 వ తేదీన చేసిన ప్రకటనలో పాకిస్తాన్ గ్రూప్‌లోనూ హిందూస్తాన్ గ్రూపులోనూ స్థిరముగా ఏర్పడే ప్రభుత్వాలకు జయప్రదముగా రాజ్యాంగ నిర్వహణము చేయగలవనుకొనే ప్రభుత్వాలకే అధికారము యిచ్చివేయడము అవునని చెప్పివారు.

పాకిస్తాన్ ప్రభుత్వానికిన్నీ హిందూస్తాన్ ప్రభుత్వానికిన్నీ అధికారము యిచ్చివేయడముతో దేశరక్షక సైన్యాన్ని రెండుగా విభజించవలసి ఉంటుంది. ఈ విభాగాలు 1948 జూన్‌లోపల చేయవచ్చునని నా అభిప్రాయము. ఈవిధముగా విభాగాలుచేసిన పాకిస్తాన్ రాష్ట్రాలూ హిందూస్తాన్ రాష్ట్రాలుసర్వాధికారాలతో సర్వస్వతంత్ర రాష్ట్రాలుగా ఉండవలెను. ఇది ఖచ్చితమయిన పద్ధతి. ఇదే భారతదేశ రాజ్యాంగసమస్యా పరిష్కారానికి ఆచరణయోగ్యము అయినపద్ధతి.

అట్లీ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ఇవ్వబడతవనీ, ఉద్యోగానికి సంబంధించిన నియమనిబంధనలుకూడా ఇప్పటివే వర్తింపజేయబడతవనీ, భారత ప్రభుత్వం బ్రిటిషు ప్రభుత్వానికి తెలియజేసింది. అధికార దత్తత అనంతరం, రాష్ట్రాలలో పనిచేసే ఆఫీసర్లకు కూడా ఈ మరతులే వర్తింపజేయబడతవని హామీ యివ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞాపించడమైనది.

భారతదేశంలో ఉద్యోగం విరమించుకొని మరో సివిల్ సర్వీసులో పెర్మనెంటు ఉద్యోగిగా చేరే బ్రిటిషు ఆఫీసర్లకు నష్టపరిహారం ఇవ్వబడదు. వారికి 500 పౌండ్ల గ్రాంటు మాత్రం ఇవ్వబడుతుంది.

భారతీయ నౌకా దళంలోనూ, సేనలోనూ, వైద్య దళంలోనూ పని చేస్తున్న యూరోపియ ఉద్యోగులకు కూడా సివిల్ సర్వీసు ఉద్యోగులకిచ్చే పద్ధతినే నష్ట పరిహారం ఇవ్వబడుతుంది.

బర్మా సర్వీసులలో పనిచేస్తున్న వారి విషయమై త్వరలోనే ఒక ప్రకటన వెలువడుతుందని అనుకుంటున్నారు.

వైస్రాయి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: భారతమంత్రిచే నియమించబడిన ఉద్యోగులకు, భారతసైన్యంలోని బ్రిటిషు వారంట్ ఆఫీసర్లకు, వారిని కొలపరిమితి కాకపూర్వమే తొలగించవలసినందుకు నష్టపరిహారంఇచ్చే విషయమై వైస్రాయి లార్డు మౌంట్‌బాటన్ నేటి సాయంకాలం చేసిన ప్రకటనకు ఈ దిగువ పాఠాంశ మివ్వబడింది :

జూన్, 1948 లోగా భారతదేశంలో బ్రిటిషువారి పాలనాధికారాన్ని భారతీయులకు ఒప్పగించదలచినట్లు బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించింది. ఈ అధికార దత్తత సక్రమంగా జరగాలని బ్రిటిషు ప్రభుత్వంవారి ఆశయం. ఈ సంధికాలంలో ఈ ఆశయాన్ని నెరవేర్చుటకు ప్రభుత్వోద్యోగులందరూ సహకరించ గలరని బ్రిటిషుప్రభుత్వం విశ్వసిస్తున్నది.

ఈ అధికార ప్రధానంవల్ల లండనులోని భారతమంత్రితో కంట్రాక్టుద్వారా ఉద్యోగంలో చేరినవారికీ చక్రవర్తి కమిషన్‌లలో చేరినవారికి ఉద్యోగంలో ఉండవలసిన కాలం పూర్తికాకుండానే స్వస్తి చెప్పవలసివచ్చింది. అందువల్ల సంధికాలంలోని గురుతరబాధ్యతలేకాక భవిష్యజ్జీవనంగురించికూడా వీరికి చింత కలుగుతుంది.

అయితే అనుభవజ్ఞులైన ఉద్యోగులవల్ల ఉపకారాన్ని పొందాలని భారతప్రభుత్వం, బ్రిటిషుప్రభుత్వంకూడా కోరుతున్నవి. అందువల్ల అధికారదత్తత తరవాత కూడా భారతప్రభుత్వంకింద పనిచేసే వారికి ప్రస్తుతపు జీతభత్యాలు, సెలవు మరతులు, విరామానంతర జీతాలు వర్తిస్తవి. ఇందుకు వీలుగా భారత బ్రిటిషు ప్రభుత్వాల మధ్య సంధి నిర్ణయించబడుతుంది. ఇట్టి వాగ్దానాన్నే రాష్ట్రప్రభుత్వాలుకూడా ప్రభుత్వోద్యోగుల కివ్వాలని భారత ప్రభుత్వం కోరుచున్నది.

పై ఉద్యోగాలలో ఉన్న భారతీయులకు రాష్ట్రప్రభుత్వాలకింద వారి ఉద్యోగాల విషయమై చింత కలుగవచ్చును. అట్టి సందర్భాలలో కూడా ఉచితమైన ఏర్పాట్లు చెయ్యడానికి యత్నాలు జరుగుతాయి. భారతీయోద్యోగులలో అధికారదత్తతానంతరం తొలగింపబడినవారు, సంధికాలంలో సక్యంగా వర్తించనట్లు వైస్రాయి నిర్ణయించినట్లయితే అట్టివారు, నియామకపు మరతులు తృప్తిగాలేవని వైస్రాయి నిర్ణయించినందువల్ల తొలగవలసినవారు మరతులు తృప్తికరంగాలేక విరమించదలచుకొని అట్టి నిర్ణయానికి వైస్రాయిని తృప్తిపరిచేవారు నష్టపరిహారం పొందడానికి అర్హులని భారతప్రభుత్వం అంగీకరించింది. అయితే సామాన్యంగా భారతీయోద్యోగులందరూ ఈవిధంగా కోరబోరని భారత ప్రభుత్వం తలపు. పైతరగతులలో చేరని భారతీయోద్యోగులకు నష్టపరిహారం ఇవ్వనవసరంలేదనికూడా భావించింది. బ్రిటిష్ ప్రభుత్వంకూడా ఏకీభవించింది. భారత మంత్రివల్ల నియమింపబడిన భారతీయులలో చాలామంది అధికారదత్తతానంతరంకూడా వారి ఉద్యోగాలలోనే ఉంటారు. వీరికి జీతభత్యాలు సెలవులు మొదలైనవి ఎప్పటిమాదిరిగానే రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చినట్లయితే, వారికింక యెట్టి నష్టపరిహారం ఇవ్వనవసరంలేదని బ్రిటిషు ప్రభుత్వం కూడా సమ్మతిస్తుంది. అట్లు రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించకపోతే ఈర్యవహారాన్ని తిరిగి పరిశీలించే అధికారం బ్రిటిషు ప్రభుత్వానికుంటుంది.

ఈసలాలతో, లండన్‌లోని భారత మంత్రివల్ల నియమింపబడిన ప్రభుత్వోద్యోగులు అధికారదత్తతానంతరం ఉద్యోగాలనుండి తొలగవలసివస్తే ఉచిత నష్టపరిహారాలను ఇప్పించడానికి బ్రిటిషు ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని బ్రిటిషు ప్రభుత్వపు టుత్తరువుపై వైస్రాయి ప్రకటిస్తున్నారు. ఈ ఉద్యోగాలలోని బ్రిటిషువారు ఇతర బ్రిటిషు ప్రభుత్వపు ఉద్యోగాలలో చేరడానికి అంగీకరిస్తే వారికి ధనరూపేణా నష్టపరిహారం ఇచ్చేబరులు పునస్థాపన భత్యం కింద 500 పౌండులు ఇస్తారు. పూర్తిగా ఉద్యోగాలనుంచి విరమించేవారికి సెలవు మొదలైన విషయాలలో ప్రభుత్వం వారి హక్కులను కాపాడగలదు.

భారతదేశంలో నూతన ప్రభుత్వానికి సహాయార్థం ఇంకా ఉద్యోగంలో ఉండవలసిందిగా కోరబడే బ్రిటిషు ఆఫీసర్లకు ఆఖరున నష్టపరిహారం ఇప్పించగలరు. అట్టివారు విరమించుకోదలచినప్పుడు ఉచిత నష్టపరిహారం పొందడానికి (నిర్ణయించబడిన పద్ధతిని) అర్హులౌతారు. ఈ సందర్భంలో జూన్, 1948 కి ముందూ తరువాతా వారు పనిచేసినకాలం పరిగణించబడుతుంది.

రాయల్ భారత నావికాదళం, భారత సైన్యం, భారతీయ వైద్యదళాలలో పని చేస్తున్న యూరోపియన్ ఆఫీసర్లకు ఉచిత నష్ట పరిహారం ఇవ్వబడుతుంది. వీరిలో బ్రిటిషు సామ్రాజ్యఉద్యోగాలలో చేరిన వారికి తక్కువ నష్టపరిహారం ఇవ్వబడుతుంది.

అధికార దత్తతకు ముందుగా విరమించనున్న వారికి సామాన్యంగా నష్టపరిహారంఇవ్వబడదు. కాని ఉద్యోగాలను క్రమక్రమంగా వదలి వేయవలసి ఉండడం వలన అంతిమ తేదీలోగానే ఎవరినైనా తొలగించ వలసివస్తే అట్టి వారికి కూడా అర్హరీతిని నష్టపరిహారం యివ్వబడుతుంది.

భారత మంత్రివల్ల నియమింపబడి పనిచేస్తున్నవారికి వారు పనిచేసిన కాలపరిమాణాన్నిబట్టి (సివిల్ మిలిటరీ ఉద్యోగులకు) విరామానంతర భత్యం ఇవ్వడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

అధికార దత్తతవల్ల ఉద్యోగాలు కోల్పోయినవారికి నష్టపరిహారాలను నిర్ణయించిన విధానం వెంటనే ప్రకటించబడుతుంది.

భారతదేశంలో ఉద్యోగం కోల్పోయి బ్రిటిష్‌ప్రభుత్వంక్రింద నూతన ఉద్యోగంలోచేరే బ్రిటిష్ ఆఫీసరుకు, కొత్తఉద్యోగపు జీతంకాక, భారతదేశంలో పనిచేసిన కాలాన్నిబట్టి నిర్ణయింపబడే పెన్షన్, అదనంగా 500 పౌండుల పునస్థాపన భత్యం ఇవ్వబడతాయి.

4,000 కు పైగా ఉద్యోగ భ్రష్టులౌతారు

లండన్, ఏప్రిల్ 30 : భారత దేశానికి అధికార ప్రదానంలో ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగుల గురించిన అట్లీ ప్రకటన మొదటి మెట్టని ఇక్కడ రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నట్లు రాయిటర్ రాజకీయవిలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ ప్రకటనవల్ల 4,000 కు పైగా సివిల్ మిలిటరీ ఉద్యోగులకు పదవులు పోతాయి.

అయితే ఈ ఉద్యోగాలలోని భారతీయులకు ఈ ప్రతిపాదనలంత తృప్తికరంగా ఉండవు. కన్సర్వేటివ్ పార్టీవారు అట్లీ ప్రకటనపై తృప్తి వెలిబుచ్చారు.

ప్రాథమిక హక్కులు

(1 వ పేజీ తరువాయి)

కార్యకలాపాలనూ ఇందులో చేర్చలేదు. పౌరులు ఏ మతానైనా యథేచ్ఛగా అనుసరించడానికి హక్కు వున్నప్పటికీ, అంతమాత్రంచేత, ప్రభుత్వం సామాజిక క్షేమంనిమిత్తం, సంఘ సంస్కరణలోసం ఏవిధమైన శాసనాలనూ చేయకూడదనేనియమంఏదీలేదు. హిందూమతానికి చెందిన ఇతరవర్గాలవారికి, హిందూమతసంస్థలలో స్వేచ్ఛా ప్రవేశం ఇస్తూ ప్రభుత్వం శాసననిర్మాణం పైతం చేయడానికి వీలున్నది."

ప్రాథమికహక్కులనిబేధికలో పొందుపరచిన ఈ క్లాజుకు మొదట మొత్తం 18 సవరణలు వచ్చినవి. సభ్యులు చివరకు ఆసవరణలను ప్రతిపాదించనేలేదు.

ఈక్లాజును వీరమస్తు ఆమోదించినందుకు సర్దార్ పటేల్ సభ్యులను అభినందించారు. ప్రాథమికహక్కుల కమిటీచర్చలలో ఈ క్లాజుమీద చాలా తర్జనభర్జన జరిగిందనీ, అల్లాంటిదేమీ జరగకుండానే పరిమస్తు ఆమోదించిందని, పటేల్‌గారు అన్నారు.

ప్రాతిపదిక హక్కుల కమిటీ నిబేధిక చర్చ రాజ్యాంగపరిషత్తులో ఇంకా జరుగుతోంది.

మనుష్యులను అమ్మడం కొనడంగాని ఏవిధమైన వ్యాపార వస్తువుగా భావించి వ్యవహరించడంగానికూడదు. నిర్బంధవిధిగా కూలిపని చేయించడం నిషేధ విధింపబడిన నేరక్రమని విషయంలోతప్ప ఏ యితర సందర్భంలోను కూడదు. ఈ నిబేధికలోని 11 వ క్లాజు ఇది. దీని విషయమై చర్చ జరిగింది. సైన్యంలో చేరవలెనని నిర్బంధించడంగాని నిర్బంధవిధిగా సైన్యంలో పనిచేయించడంగాని కూడదని నిబేధించుటకు వీలులేదు. కనుక పైతెల్పిన క్లాజును సవరణ చేయవలెనని కోరబడెను. అందుకు సర్దార్ పటేలుగారు అంగీకరించిరి.

ఈ క్లాజును కొందరు ప్రతినిధులు పరిశీలించవలెననియు అంతవరకు చర్చను నిలిపివేయవలెననియు డా॥ అంబేద్కరుగారు కోరిరి.

ఏవిధమైన నిర్బంధసేవయైనప్పటికి నిషేధింపబడవలసినదే. బెంగాలులో క్షామము ప్రబలియుండినకాలమందు అస్సాములోని బ్రిటిషుసేనకు బెంగాలీస్త్రీలు ఉంపుడుకత్తెలుగా పట్టబడి చేయబడియుండిరి. సంస్థానాలలో బిగారుపద్ధతి అమలులో నున్నది. అట్టిదానిని రద్దుచేయవలె నని సంస్థానాధీశులకు విజ్ఞాపించుచున్నాను, అని విశ్వనాథదాసుగారు చెప్పిరి.

ఏవిధమయిన పట్టుకు కార్యములకైనను నిర్బంధవిధిగా ఎవరిచేతను పని చేయించరాదను నిబంధన పరిగాలేదని సర్ అల్లాడి కృష్ణస్వామిఅయ్యరుగారు వాదించిరి. సైన్యంలో నిర్బంధవిధిగా చేర్పించడం కూడదని నిషేధింప వీలులేదని అమెరికాలోని సుప్రీముకోర్టు తీర్పుచెప్పియుండెను. ప్రభుత్వమనేది సైనికబలము నాశ్రయించుకొనియున్నది. కనుక, నిర్బంధ సైనిక సేవను నిషేధింప వీలు లేదు అని అంతర్జాతీయ న్యాయశాస్త్రవేత్తలు సిద్ధాంతీకరించియున్నారు. అనంతశయనంగారు ఇలా చెప్పారు: సర్ అల్లాడిగారి అభిప్రాయముతో మొదట నేను ఆమోదించవలెననుకున్నాను. కాని, తిరిగి ఆలోచించగా, మొదటి క్లాజునే యథాతథంగా ఉంచడం యుక్తమని తోచింది. వరదలు వచ్చినప్పుడు ప్రజలను నిర్బంధించి ప్రభుత్వమువారు పనులను చేయించవచ్చును. కాని నిర్బంధసేవ మంచిదేయని ప్రాతిపదికహక్కులలో చేర్పించడం, యుక్తముగా కన్పించుటలేదు. అంబేద్కరుగారు చెప్పినట్లుగా ప్రబలులైనవారు కొందరు యీ విషయమును విమర్శించవలెను.

ఆ క్లాజును ప్రస్తుతం నిలిపియుంచుటకు సభవారు అంగీకరించిరి.

14 సం॥ వయస్సుకు తక్కువవయస్సు గలపిల్లలచేత ఫ్యాక్టరీలలోగాని గనులలోగాని ప్రమాదకరమైన పనిపాటులలోగాని నియమించి పనిచేయించరాదు. ఇది 12 వ క్లాజు. దీనిని సభవారు ఆమోదించిరి.

భారతయూనియను ప్రభుత్వంలో అంతర్భాగములుగా చేరియున్న ఏరాష్ట్రము ఏ పరగణా ఏ ప్రాంతమునుండియైనను మరొక ప్రాంతానికి రాష్ట్రానికి యథేచ్ఛగా వ్యాపారము చేసికొను సౌకర్యము ప్రతిపౌరునకు ఉండవలెను. ఏరాష్ట్రము తాలూకు సరకునకైనను తదితర రాష్ట్రాల సరకులకంటె ఎక్కువ అభిమానమును సుంకముల విషయములో చూపరాదు. ఏరాష్ట్రములోనైనను తయారగు ఒకరకపు సరకు ఆరాష్ట్రములో ఎంత పన్నువిధింపబడుచున్నదో అంతటి పన్నునే యితరరాష్ట్రాలనుంచి వచ్చెడి అట్టి సంకులకుకూడా విధింపవచ్చును. అందుకెట్టి ఆటంకమును ఉండరాదు. ప్రజారోగ్యనీతి వర్తనలనుక్షేమమును గమనించి ఏదైనా ఆపత్కాలావసరమునుబట్టి ఏ రాష్ట్రమైనను ఇతర రాష్ట్రముల తాలూకు ఏసరకునైనను రాకుండా ఆటంకపరచుటకు శాసనములు చేయవచ్చును. పై క్లాజు రాజ్యాంగ పరిషత్తుచే యింతకు పూర్వమే ఆమోదింపబడెను.

ఒక మతములోనివారు ఇంకొక మతములోనికి మార్పువిషయమై ఒక క్లాజుకలదు. మున్షీగారి సవరణతో సహా యీ క్లాజు యీ క్రిందిరీతిగా ఉన్నది. ఒక మతస్థురి బలవంతం చేసి మోసంచేసి ఒత్తిడిచేసి మరొక మతంలోనికి వచ్చినయెడలను 18 సం॥ లకు తక్కువ వయస్సుగల మైనరును అన్యమతిమలో చేర్చినయెడలను అట్టి మతము మార్పు చెల్లదగినదని శాసింపవీలులేదు.

మత ప్రచారమును చేయుటకూడా, కూడదని కాంగ్రెసువారుల సిద్ధాంతము అని పురుషోత్తందాసు టాండనుగారు వాదించిరి.

రామనాథ గోయింకాగారు ఇలా అన్నారు. ప్రతివానికి తన అంతరాత్మ బోధించిన ప్రకారం మత విశ్వాసమును కలిగియుండుటకు స్వాతంత్ర్యం ఉండవలెనని ఇంతకుపూర్వం ఒక క్లాజు యీనిబేధికలో నిర్వచింపబడెను. ఇప్పుడు చర్చింపబడుచున్న క్లాజుపై క్లాజులో 18 సం॥ కు లోబడిన మైనర్లు అన్యమతం స్వీకరిస్తే చెల్లదని మున్షీగారి సవరణ నిర్వచిస్తోంది. ఈ రెంటికి సమన్వయం ఎట్లా?

మున్షీగారు:—ప్రతివానికి తన యిష్టానుసారమైన మతవిశ్వాసమును కల్గియుండుటకు హక్కుకలదు. కాని ఆ హక్కు ఆక్లాజులో చెప్పబడిన మరతులకు లోబడియుండును.

[రాజ్యాంగపరిషత్తు బుధవారం చర్చ విడిగా ప్రచురింపబడినది. ప్రాథమిక హక్కులపై నిన్నటిచర్చ 8 వ పేజీలో ప్రకటింపబడినది.]

పరిషత్తు యెదుట ప్రదర్శనలు

న్యూఢిల్లీ, మే 1 : ప్రజాప్రతినిధి పరిషత్తు సమావేశము జరుగుచుండగా కాన్స్టిటూషనుయెదుట ప్రదర్శనలు గావించినందులకు నేటిఉదయము 16 గురు పూర్వాచార పరాయణులగు హిందువులు అరెస్టుకాబడిరి. అంతకుపూర్వము దాదాపు 40 మంది బంగాలీలు వంగదేశ విభజనమునకు అనుకూలముగా ప్రదర్శనలు గావించిరి.

బెంగాలు శాసనసభా సమావేశాలు

రద్దుచేయవలె నని రాజప్రతినిధికి విజ్ఞప్తి

కలకత్తా, ఏప్రిల్ 30 : బెంగాలు వ్యవహారాలలో బ్రిస్వెంటనే స్వయంగా జోక్యం కల్పించుకొని రాష్ట్రశాసనసభల సమావేశాలను తక్షణమే రద్దుచేయవలసిందని కోరుతూ ప్రతికూలపక్షానికి చెందిన కాంగ్రెసు పార్టీ సభ్యులు రాజప్రతినిధి లార్డు మౌంట్‌బాటెనుకు తంతివార్త పంపారు. శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకుడైన కె. ఎస్. రాయ్‌గారు ఇటీవల గవర్నరును సందర్శించి ఆయనకు ఈ విషయమే విజ్ఞప్తి చేశారు.

బెంగాలు శాసనసభలలోని 170 మంది ప్రతికూలపక్ష సభ్యుల తరఫున, అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ కార్యదర్శిఅయిన శ్రీ ఏ. కె. ఘోషుగారు, కౌన్సిలులో కాంగ్రెసుపార్టీ కార్యదర్శి అయిన శ్రీ బిజయ్‌సింగ్ నాహార్‌గారునూ వైస్రాయికి తంతివార్త పంపారు:— కలకత్తాలో మతకలహాల ఉద్ధృతం ఇప్పటికీ తగ్గలేదు. లోతట్టుప్రాంతాలలో పరిస్థితి నానాటికీ నిమిషిస్తున్నది. బెంగాలు శాసనసభ్యుల్లోని కాంగ్రెసు సభ్యులు వెంటనే తమ మనియోజకవర్గాలకు వెళ్లడం అవసరం. అదీగాక, రాజ్యాంగపరిషత్ సమావేశంజరుగుతున్నందున అనేకమంది సభ్యులు రాష్ట్రశాసనసభ సమావే

చెన్నపురిలో సభలపై నిషేధము

చెన్నపురి, మే 1 మే దినోత్సవసందర్భంలో కార్మికవాయకులు చెన్నపురిలో సమ్మెలు జరపకుండాచేయడానికి పోలీసు కమీషనరు నగరంలో ఎట్టిసభలు, ఊరేగింపులు జరపరాదని నిషేధిస్తూ 144 వ సెక్షన్ కింద ఉత్తరువు జారీచేసెరి.

చెన్నపురిలో గ్రామములు, బస్సులు మొదలయిన రవాణాల కార్మికులు తమ తమ కార్మికులచేతనూ మే 1 వ తేదీని సమ్మె చేయించడానికి బకింగ్ హామ్ కర్నాటిక్ మిల్లు కార్మికుల సమ్మె వాయకులైన శ్రీ టి వి కళ్యాణసుందరం మొదలియార్, శ్రీ సుపర్ణ సూర్యప్రకాశరావుగారు యత్నిస్తున్నట్లు కమీషనరుకు తెలియవచ్చిందట. మే దినోత్సవ సందర్భంలో కార్మికులు పెద్ద ఊరేగింపులు సభలు జరపదలచినట్లు కూడా తెలియవచ్చిందట

ఇంటర్ అడ్డె అలవెన్సు

మదరాసు ఇంట్లు అద్దెల అలవెన్సు రూల్సు ప్రభుత్వంవారు సవరించిరి. మదరాసు నగరంలో నున్న ఉద్యోగులకు రూ 30 లపైబడినం గలవారికి రూ 15, వెంకు రూ 150 పైవారికి రూ 25 ఇండ్లద్దెలకు గాను యిస్తారు. రూ 30 లోపువారికి 7, రూ 40 లోపువారికి రూ 5 యిచ్చే నియమం మారలేదు. ఈ మార్పు ననుసరించి 1947 జనవరి 1 నుండి ప్రెసిడెన్సీ అలవెన్సు రద్దు చేయుదురు.

క్షుధులు రేషను కొరత

మదరాసులో కందులు, కందిపప్పు రేషను మొత్తం పప్పుల రేషనులో ½ నుండి ¼ శుంఠుకి మే 1 వ తేదీనుండి తగ్గించి హైదరాబాదు, మధ్య రాష్ట్రముల నుండి పరకు రానందున రాష్ట్రమంతా కందులు కొరతగనున్నవి. అందునే తగ్గిపోయిన కందుల రేషను వంతుకు శనగలు యిస్తారు.

బహుభార్యా నిషేధచట్టం

చెన్నపురి, మే 1: బహుభార్యాత్వ నిషేధం, వివాహచ్ఛేద కాసనాలను గురించి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనగోరి మద్రాసు ప్రభుత్వం వానిని ప్రకటించినది. జూన్ 14 వ తేదీలోగా ప్రజలు తమ తమ నివేదికలను అసెంబ్లీ సెక్రటరీకి పంపవలెను.

శ్రీ న్యా॥ నారాయణమూర్తి గారు

మదరాసు, మే 1: కేంద్ర శాసన సభ్యులు శ్రీ న్యా॥ నారాయణమూర్తి గారు, నేడు దయం ఢిల్లీకి బయలిథి. రాష్ట్రీయ సరిహద్దుల నిర్ణయం సంప్రదింపులకును, విశాఖపట్నం నీటివసతిగూర్చి మిలిటరీవారి కట్టడములు మునిసిపాలిటీవారు కొనేవిషయం శ్రీ బలదేవుగారితో సంప్రదింపుల విషయమునను రాబలసినదిగా పిలికి ఢిల్లీ నుండి ట్రంకుఫోను కబురు వచ్చినందున బయలిథి.

క్షయ నివారణ

చెన్నపురి, మే 1: మద్రాసు క్షయ నివారణసంఘం నిన్న మెడికల్ కాలేజిలో ఆరోగ్యశాఖామంత్రి ఏ. బి. షెట్టిగారి అధ్యక్షతక్రింద సమావేశమైనది. క్షయ నివారణ నిమిత్తం ఇంకనూ కొత్త ఆస్పత్రులు స్థాపించబడాలని డా॥ కె. వాసుదేవరావు, డా॥ ఆర్. యం. మాథ్యూ డా॥ యం. కృష్ణారావు, మొదలైనవారు ఉపన్యసించుచుమా చెప్పిరి. ప్రభుత్వం తన చర్యతీసుకోగలదని మంత్రిగారు సమాధానమిచ్చిరి.

కార్మిక నాయకుల ప్రకటన

బి. అండ్ సి. మిల్లు కార్మిక నాయకులు శ్రీ టి వి. కళ్యాణసుందర మొదలియార్, సుపర్ణ సూర్యప్రకాశరావుగార్లు ఒక ప్రకటనలో తాము రవాణా కార్మికుల సమ్మె జరుపుటకు యత్నించలేదని తెలియచేసిరి.

పాలు అమ్మేవారిసమ్మె వాయిదా

చెన్నపురిలో పాలుఅమ్మేవారిసంఘం నిన్న సమావేశమై మే 1 వ తేదీనుండి ప్రారంభించవలసిన సమ్మెను ఆగస్టు 1 వ తేదీకి వాయిదా వేయుటకు తీర్మానించిరి.

గౌ॥ ఎం. భక్తవత్సలంగారు

గౌ॥ మంత్రి ఎం. భక్తవత్సలంగారు 4 తేది రాత్రి మదరాసునిండచి గూడూర్ చేరి, 5 సోమవారం ఉదయం సోమశిల ప్రాజెక్టు స్థలం చూచి, 6 కాళహస్తి, రాత్రి తిరుపతి 7 సాయంకాలం తిరుత్తణి చూచుకొని ఉదయం మదరాసు వత్తురు.

ఉద్యోగుల మార్పులు

ఎం. వెంకటరత్నంగారు కడప డిస్ట్రిక్టు కలక్టరుగా నియమింపబడిరి.

ఎ. ఎస్ మన్నాడి నాయరుగారు, హిందూధర్మాదాయాలశాఖ అధ్యక్షులుగా చిన్నయ్యపిళ్లైగారి వెలవులో పనిచేయుదురు.

వృత్తి వ్యాపారాలలో సమానావకాశాలు

పరిషత్తు ఆమోదం

ప్రాథమిక హక్కుల నివేదికపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 : ప్రభుత్వ ఉద్యోగాలవిషయంలో అందరికీ సమానావకాశాలు వుండడం అవసరమనే క్లాజును కొన్ని సవరణలతో రాజ్యాంగ పరిషత్ సభ్యులు ఈ రోజు ఆమోదించారు. ఈ క్లాజుమీద కొంచంసేపు చర్చ జరిగింది. ఆఫ్‌గన్ రాకుమారుల సంతతివారు ప్రస్తుతం ఏ ఉద్యోగంగాని, వ్యాపారంగాని చేయడానికి వీల్లేకపోతున్నదని ఇండియన్ యూనియన్ ఏర్పడిన తర్వాత వీరు ఉద్యోగంగాని, వ్యాపారంగాని చేయడానికి వీలుంటుందా అని వి. దాస్‌గారు ప్రశ్నించారు. ఇప్పటికి మూడు తరాలనుంచీ ఆఫ్‌గన్ కుటుంబాలు భారతదేశంలోనే వుంటున్నవని కూడా అన్నారు.

ఈ విషయంలో ఇబ్బందేమీ వుండదని సర్దార్ వల్లభాయ్‌పటేల్ సమాధానం ఇచ్చాడు. ఆఫ్‌గన్ రాకుమారుల సంతతివారు ఈ దేశంలోనే వుండదలచుకున్నట్లయితే, భవిష్యద్భారతదేశంలో వారు పౌరసత్వ హక్కులను పొందవచ్చునన్నారు.

కొన్ని రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర పౌరులకే ముందు ఉద్యోగాలు ఇచ్చుకునే ఆచారం వున్నదనీ, ఇది స్వపరిపాలనా విధానంలో ఒకభాగంగా వుండడం అవసరమనీమహావీర్ త్యాగీగారు తెలియజేశారు. జన్మస్థానం ఏది అనే సమస్యను పాటించకపోయినట్లయితే ఆయా ప్రాంతాలలో నేపుట్టి పెరిగి నివసిస్తున్న పౌరులకు అన్యాయం జరుగవచ్చునని వీరు వాదించారు. ఈక్లాజులో ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించడానికి అర్హతను మాత్రమే సూచించడమైనదనీ, రాష్ట్ర ప్రభుత్వ హక్కులను ఏవిధంగానూ పరిమితంచేయడం లేదనీ సర్దార్ పటేల్‌గారు బదులుచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ చిత్తం వచ్చినచట్టాలను చేసుకోవచ్చునని కూడా అన్నారు. వ్యవసాయదారుల హక్కులను రక్షించడం అవసరమని చౌదరి సుదాన్‌మల్‌గారు ఒక సవరణను ప్రతిపాదించారు. క్లాజులో మొదటచేర్చిన వృత్తివ్యాపార, ఉద్యోగ వ్యవహారాలకు సంబంధించిన భాగాలను తొలగించివేసినందున ఈ క్లాజుమీద వోట్లు తీసుకోనవసరం లేదని మహాపభాపతి తూలింగు ఇచ్చారు.

పౌర హక్కులు

పౌర స్వాతంత్ర్య హక్కులకు సంబంధించిన క్లాజులో అనేక సవరణలను సభ్యులు అంగీకరించారు. కొన్ని పరిస్థితులలో పౌరహక్కులను ప్రభుత్వం పరిమితం చేయడానికి ఉద్దేశించిన సబ్ క్లాజులను ఈ సవరణలద్వారా తొలగించారు.

సవరణచేసినతర్వాత ఈ క్లాజు ఇలా వున్నది: "ప్రజాభద్రతకు, నైతిక ప్రవర్తనకు భంగంరాకుండా, యూనియన్, ప్రభుత్వంగాని రాష్ట్ర ప్రభుత్వాలుగాని ప్రమాద పరిస్థితి ఏర్పడిందని ప్రకటించినపుడు తప్ప అందరూ ఈ కింది స్వాతంత్ర్యహక్కులను అనుభవించవచ్చు. (1) వాక్‌స్వాతంత్ర్యం ఉపన్యాస స్వాతంత్ర్యం (2) ఏ విధమైన ఆయుధాలనూ దగ్గర వుంచుకోకుండా ప్రశాంతంగా పౌరులు సమావేశంజరుపుకునే స్వాతంత్ర్యం. (3) యూనియన్, అంతటా ప్రతి పౌరుడూ యథేచ్ఛగా సంచారంచేసే హక్కు (4) పౌరులు యూనియన్లను, సంఘాలను స్థాపించుకునే హక్కు. (5) యూనియన్‌లో ఎక్కడ ఇష్టమైతే అక్కడ ప్రతిపౌరుడూ నివాసం ఏర్పాటుచేసుకునే హక్కు; ఆస్తి ఆర్జించి దాన్ని ఇష్టం వచ్చినట్లు విక్రయించి ఇచ్చివేసేహక్కు; ప్రజాక్షేమాన్ని, మైనార్టీవర్గాల రక్షణను దృష్టిలో పెట్టుకొని ఇష్టంవచ్చిన వృత్తి, వ్యాపార, ఉద్యోగాదులను సాగించే హక్కు.

ఉపోద్ఘాతంలో పొందుపరచిన 'సెక్యూరిటీ' అనేమాటనుతీసివేసి దానిస్థానే 'డిఫెన్సు' అనేమాటను చేర్చడం అవసరమని సోమనాథ్ లాహిరీగారు కోరారు. 'సెక్యూరిటీ' (భద్రత) అనేమాటనుబాగా ఆలోచించేకమిటీ వాడిందనీ, 'డిఫెన్సు' అనే మాటకు వేరేఅర్థంవుండడమే ఇందుకు కారణమనీ సర్దార్ పటేలు లాహిరీగారి సవరణను ప్రతిఘటించారు.

దేశంలో అంకరంగిక అరాజక పరిస్థితి ఏర్పడుతుందేమోనని ఊహించి, దానికి విరుగుడు ఏదీ ఈ నివేదికలో చేర్చవలచుకోలేదనీ, లాహిరీగారి సవరణను ఆమోదిస్తే దానిఫలితం అరాజకమే అవుతుందనీ కూడా పటేల్ తనవాదనను బలపరుచుకున్నారు. అంతట ఈ సవరణనుసభ్యులు తోసివేశారు.

కొండజాతుల భవిష్యత్తు

కొండజాతి ప్రజలకొరకు కొండజాతి ప్రాంతాల రక్షణకూ ఈ క్లాజులో సరుపాయం కలిగించడం అవసరమని రెవరెండ్ జె. జె ఎస్. నికల్స్ రాయ్‌గారు ప్రసంగించారు తెమ భవిష్యత్తు ఏ విధంగా వుండబోతున్నదో వారే సమస్యపట్ల అస్సాం ప్రజలకు అనేక అపోహలు వున్నవనీ, తమను నష్టపరిచి తద్వారా ఇతరులు స్వార్థ ప్రయోజనాలను సాధిస్తారేమో నని భయపడుతున్నారనీకూడా అస్సాం ప్రతినిధిని కల్నల్ రాయ్ స్పష్టపరిచాడు. అస్సాంనుంచి వీలిపోదామా, లేదా బర్మాలో కలసిపోదామా అని కొంతమంది అనుకుంటున్నారనీ, ఈ అనుమానం అంతవరకూ దారితీస్తున్నదనీకూడా వీరు హెచ్చరిక చేశారు. ప్రస్తుత పరిస్థితి చాలా తీవ్రకరంగా వున్నదనీ, విదేశీయ వ్యవహారాల శాఖామంత్రిగా పనిచేస్తున్న పండిట్ నెహ్రూ ఆహోదాలో ఒక ప్రకటనచేసి అస్సాం ప్రజల భయాన్ని సద్దుబాటు చేయడం మంచిదని తాను అభిప్రాయపడుతున్నానని నికల్స్‌రాయ్ అన్నాడు.

కొండజాతి ప్రాంతాల, మినహాయింపు ప్రాంతాల ప్రజల హక్కులను నిర్వచించడానికి నియమించిన కమిటీ నివేదికలు రాకుండానే ఈ క్లాజుమీద చర్చ సాగించడం వివేకంతో కూడుకున్న పనికాదని జైపాల్‌సింగ్‌గారు విమర్శించారు. "కొండజాతి ప్రజలకు, నిమ్నజాతి ప్రజలకు స్పష్టమైనహామీలు ఇవ్వవలసివున్నది. న్యాయశాస్త్రరీత్యా వీరు ప్రస్తుతం ఏ హక్కులను అనుభవిస్తున్నారో, అవేహక్కులకు భంగం రాదని నచ్చచెప్పాలి. భూపటలేవారికిచాలా ముఖ్యమైన అంశం. స్వాతంత్ర్య ప్రతిపత్తిలో వారికి ఆవసతి కోల్పోయేటట్లు చూడకూడదు.

కొండజాతిప్రజలు ప్రస్తుతం అనుభవిస్తున్న న్యాయశాస్త్ర సంబంధమైనస్వతంత్రహక్కులను స్వాతంత్ర్యం వచ్చి రద్దుచేయదని కె. ఎం. మున్షీగారు మ్రోచించారు. రెవరెండ్ నికల్సరాయ్ చేసిన విజ్ఞప్తిని గురించి ప్రసంగిస్తూ, ప్రస్తుతం జరుగుతున్న చర్చలో కొంత తీవ్రత కనబడుతున్నమాట నిజమేనని పండిట్ నెహ్రూ ఒప్పుకున్నాడు. "సభ్యులంప్రతిపాదిస్తున్న సవరణలు, ప్రతిపాదించని సవరణలు, పరిస్థితిని విశదీకరించడానికి ఏ విధంగానూ ఉపయోగపడడంలేదు. కొంతమంది ఉపన్యాసకులు మనం ఈసభలో ఇప్పుడు ప్రాథమిక హక్కులను గురించి పరిశీలిస్తున్నది కాని, శాసన నిర్మాణం ఏదీ చేయడంలేదనీ అంశాన్ని మరచిపోతున్నట్లుకూడా కనబడుతున్నది. అవసరమైన విషయాలను అనేకం సభ్యులు పరిమత్తు దృష్టిలోకి తేగలిగినమాట నిజం. రాజ్యాంగాన్ని దాని నిజస్వరూపంలో రచించేటప్పుడు ఈఅంశాలన్నిటినీ జాగ్రత్తగా పరిశీలించవచ్చు. జైపాల్‌సింగ్‌గారు చెప్పిన అనేక విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. కాని, ఆ అంశాలకూ, మనం పరిశీలిస్తున్న ప్రాథమిక హక్కులకూ ఏవిధమైన సంబంధంలేదు. ఎన్నివిధాల పీల్చేతే అన్నివిధాలా కొండజాతి ప్రాంతాలకు తగినంత రక్షణ ఇచ్చితీరవలసిందే. ప్రస్తుతం అమలులోవున్న చట్టాలు యథాప్రకారం వుండితీరాలి.

విదేశవ్యవహారాలశాఖామంత్రి హోదాలోనే నొక ప్రకటనచేసి అస్సాంప్రజల భయాన్ని పోగొట్టడం అవసరమని నికల్స్ రాయ్‌గారు కోరుతున్నారు. నేను ఈ మహాసభలో కేంద్రప్రభుత్వ మంత్రి హోదాలో పాల్గొనడంలేదు. సంయుక్త రాష్ట్ర ప్రజాప్రతినిధిగామాత్రమే ఇందులో పాల్గొంటున్నాను.

ఐతే నా ప్రాతినిధ్యహోదాను ఒక్కసారి విస్మరించి ఒకమాటమాత్రం చెప్పదలిచాను. కొండజాతి ప్రాంతాలను, దూరదృష్టులేకాస్తు దౌర్భాగ్యస్థితిలో వెనకబడివున్న మన ఇతర తోటి సోదరులను రక్షించవలసిన బాధ్యత మనమీద వున్నదనే విషయాన్ని ఇదివరలో నేను ప్రతిపాదించిన లక్ష్య నిర్వచన తీర్మానాన్ని ఆమోదించినప్పుడే, ఈ పరిమత్తు అంగీకరించింది. మనకు చేతనైనంత సహాయం వారికి చేయవలెనన్నదే, అన్నివిధాలా వారిని రక్షించవలెనన్నదే మన కోరిక. భారతదేశంలో ఏ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ఈ విధానాన్ని విధిగా అనుసరించితీరుతుందనే నా నమ్మకం. ఈ ప్రజలఎడల యావద్భారతజాతికీ సానుభూతివున్నది! ఏది ఏమైనప్పటికీ నికల్స్‌రాయ్‌గారు, జైపాల్‌సింగ్‌గారు వెలిబుచ్చిన అభిప్రాయాలను అవగాహన చేసుకున్నాను. తాము ఏ ప్రజలతరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారో, ఆప్రజల హక్కులను కాపాడే విషయంలో జాగరూకతవహించపోయినట్లయితే, ఆ హక్కులకే ప్రమాదం ఏర్పడవచ్చు."

పటేలు సమాధానం

చర్చకు సమాధానం ఇస్తూ సర్దార్ పటేలు ఇలా ఉపన్యసించాడు "ప్రస్తుతం అమలులోవున్నం చట్టాన్ని రద్దు చేయడానికి రాజ్యాంగ పరిమత్తు సమావేశము కావడంలేదు ప్రస్తుతం అమలులో వున్న శాసనాలవల్ల రక్షణ ఏదీ రద్దు కాగోతున్న పరిస్థితియుపస్థితమవలసిన అగత్యములేదు. కొండజాతి ప్రాంతాల ప్రజలను శాశ్వతంగా కొండజాతి ప్రజలగానే వుంచవలెనన్నదే వారి ప్రతినిధుల ఉద్దేశ్యమూ అని నూటికి ప్రశ్న తేస్తున్నాను. ఈ ఉద్దేశ్యముతో పనిచేయడం కొండజాతి ప్రజల క్షేమానికే విధంగానూ దోహదం చేయదని నా ఉద్దేశము. వెనుకబడివున్న ప్రజలస్థాయిని మనజయపాలో సింగుగారి స్థాయికి తేవడానికి మనము కృషి చేయాలి. యీ ఈవిధంగా మనంపని చేసినట్లయితే, మరొక పదిసంవత్సరాలలో మన న్యాయశాస్త్రంలో కొండజాతి ప్రాంతాలకు ప్రత్యేక చట్టాలను చేర్చవలసిన అగత్యమే వుండదు. వెనుకబడివున్న జాతులవారి సమస్యలు, కొలిజాతిప్రజల సమస్యలు, అస్పృశ్యత నిర్మూలన సమస్య ఈవాడు ఇదివరలో ఏలావున్నవో అలాగేవున్నవంటే కారణం, రెండువందల సంవత్సరాలనుంచీ మనదేశంలో సాగుతున్న విదేశ పరిపాలనే. ఇదివరలో ప్రభుత్వం ప్రజలలో ఈ స్థాయిభేదాలను ప్రత్యేకశ్రద్ధతో వుంచుతూవచ్చింది. ఈ ప్రజలను నేటి స్థితిలోనే ఇకముందువుంచడం మన ఉద్దేశం కాదు; మన ఆశయంకాదు." పరిషత్ సభ్యులు అంతట ఈక్లాజును ఆమోదించారు ఈకింది క్లాజును కూడా సభ్యులు ఆమోదించారు.

"న్యాయశాస్త్రం నిర్ణయించే యథోచిత విధానాన్ని అనుసరించకుండా ఏవ్యక్తి మరొకవ్యక్తి స్వాతంత్ర్యాన్ని గాని, ప్రాణాన్నిగాని అపహరించడానికి వీల్లేదు. న్యాయశాస్త్ర దృష్ట్యా యూనియన్‌లో ప్రతిచోటా ప్రజలందరూ సమానులే ఈ సమానత్వాన్ని ఎవరూ కాదనడానికి వీల్లేదు."

మిగతా క్లాజుల పరిశీలనను రేపటికి వాయిదావేశారు.

బిరుదులు ఉండరాదు

స్వతంత్రప్రభుత్వంలో బిరుదులు ఉండరాదనే క్లాజుపై రాజ్యాంగ పరిమత్తుసమావేశంలో శ్రీ ప్రకాశ (కాశీ)గారు ఇలా ప్రసంగించారు.

"ప్రభుత్వంబిరుదులు ఇవ్వడమనే పద్ధతి రద్దవుతుందన్నమాట ఐనప్పటికీ ప్రజలు మాత్రం తాము గౌరవించి ఆరాధించే వ్యక్తులకు అనధికార రీత్యా యథేచ్ఛగా ఇష్టంవచ్చిన బిరుదులను ఇచ్చుకోవచ్చు. గాంధీజీని ప్రజలు మహాత్మాగాంధీఅని పిలవకుండా చేయడం ఎవరితరం? ప్రభుత్వ మే బిరుదులు ఇచ్చే పద్ధతినుంచి విముక్తి కోరడం ఎంతైనా అవసరం. సాధారణపౌరులకూ, తమకూ ఏదో వ్యత్యాసం వున్నదని నిరూపించుకోడానికి అధికారుల అనుగ్రహాన్ని పొందేటందుకు తాపత్రయంపడే పద్ధతి పోవలసిందే. ప్రత్యేకసేవను ప్రశంసిస్తూ ప్రభుత్వం ఏవ్యక్తినైనా గౌరవించదల్చితే, అందుకు వేలకొద్దీ ఇతరపద్ధతులు లేకపోలేదు."

ధులేకర్‌గారు ప్రసంగిస్తూ బిరుదుల బహూకరణ భారతదేశ సంప్రదాయమని అంటున్న బాలకృష్ణశర్మగారి వాదన తనకు బోధపడడం లేదన్నారు.

ఏవిధమైన మెప్పునూ కాంక్షించకుండా నిష్కామసేవ చేసినవారు ఏదేశంలోనైనా వున్నారంటే ఒక్క భారతదేశంలోనేననికూడా వీరు తెలియజేశారు.

యూనియన్ రాజ్యాంగం అమలులోకి వచ్చేనాటికి ప్రస్తుతం భారతీయులకు వుంటున్న బిరుదులన్నీ రద్దయిపోవాలని హెచ్. వి. కామత్‌గారు ప్రసంగించారు.

చర్చకు సమాధానంఇస్తూ సర్దార్ పటేల్‌గారు ఇలాఅన్నారు. "భారతరాజ్యాంగపరిమత్తు భవిష్యత్తు విషయమై ఆలోచిస్తున్నది. గాని, గతాన్నిగురించి కాదు. ఇప్పటికేవున్న బిరుదులవిషయం ఆలోచించ నక్కరలేదు. గత రెండుసంవత్సరాలలోనాలామంది బిరుదులు వదలివేశారు. ఈ బిరుదులకు విలువపోయింది. ఇప్పటికే కొంతమంది గతాన్నే పట్టుకొని వేళ్లాడుతున్నారు. ఈ విషయాన్ని గురించి విశేషించి ప్రసంగించనవసరంలేదు. బిరుదులు వున్నవారు కొందరు చచ్చిపోయిన తర్వాత కూడ అది తమకు వుండవలెననుకోవచ్చు. ఆబిరుదులు ఎంతో డబ్బుఖర్చుపెట్టిసేకరించి వచ్చివుండవు. ఈ బిరుదులు ఎంత శ్రమపడితే వస్తవో మీకు తెలియదు. మనం ఇప్పుడు శ్రద్ధవహించవలసింది భవిష్యత్తును గురించే. ప్రజలు తమ నాయకుల సేవను ప్రశంసిస్తూ ఇచ్చిన బిరుదులు ఎక్కడికిపోవు. గాంధీజీని ప్రజలు మహాత్మాగాంధి అంటున్నారంటే అది ఆయన గొప్పతనాన్ని, సుగుణాలను ప్రశంసిస్తూ పెట్టుకున్న పేరు. ప్రభుత్వానికి ఆ బిరుదు బహూకరణలో ఎట్టి సంబంధమూలేదు."

అంతట సవరణ చేసినప్రకారం క్లాజును పరిషత్ సభ్యులు ఆమోదించారు.

[రాజ్యాంగ పరిమత్తు ప్రాథమిక హక్కుల నివేదికపై గురువారం తిరిగి చర్చించింది. ఈ చర్చ మొదటి పేజీలో ప్రకటింపబడినది. బుధవారం, యూనియన్ రాష్ట్రీయ ప్రభుత్వాల కమిటీకి సంబంధించిన మున్షీగారి ప్రతిపాదనపై జరిగిన చర్చ కూడా విడిగా ప్రకటింపబడింది.]

రాజేంద్రప్రసాద్ అభిభాషణ

(1-వ పేజీ తరువాయి)

మీ ఉన్న ప్రదేశాలకు హద్దులు నిర్ణయించేసి ఆయా ప్రాంతాలలో అవసరమైన మార్పులుచేసి భారతదేశములో ముస్లిములు అధిక సంఖ్యాకులుగా ఉంటూఉన్న వాయవ్యభాగాన్నీ, ప్రాచ్య భాగాన్నీ ముస్లిము దేశాలుగా అంగీకరించి ఆయా దేశాలను స్వతంత్రదేశాలుగాచేసి ఆదేశాలకు సర్వస్వాతంత్ర్యమున్నూ సర్వాధికారాలున్నూ యిచ్చివేయవలెను;" అని ముస్లిములీగువారి తీర్మానములోఉంది. ఆ తీర్మానము ప్రకారము సంక్లిష్టముగా ముస్లిములు లేని ఏప్రాంతాన్నీ కూడా ముస్లిమురాష్ట్రములో చేర్చడానికి వీలు లేదు. పంజాబులోనూ బెంగాలులోనూ ముస్లిములు అధిక సంఖ్యాకులుగా లేని ప్రదేశాలను ముస్లిము రాష్ట్రాలలో చేర్చవలెనని ముస్లిములీగుతీర్మానములో ఎక్కడాలేదు. ఇటువంటిసందర్భములోజిన్నా ఎందుకు నిందించవలెనో ఎందుకు తిట్టవలెనో తెలియడములేదు. విభాగమూ కావలెను;ఎక్కువప్రదేశాన్నీ పొందవలెను అనడానికి వీలులేదు. ఆయనకు విభాగము కావడము ఇష్టమూ అయిష్టమూ అనేదే ప్రశ్న. ఆయన విభాగము కావలెనేట్లయితే—విభాగము కావలెననే గట్టిగా చెపుతూఉన్నాడు— ఉభయులకూ అనుకూలముగా ఉండేపద్ధతిని విభాగముకావలెను. కాని ఒకరికిమాత్రమే లాభంచేసేపద్ధతిన విభాగాలు కావడానికి వీలులేదు. రాష్ట్రాలను విభాగము చేసేట్లయితే రాజ్యాంగ నిర్వహణము, ఆర్థిక వ్యవస్థ రాజకీయజీవితము ధ్వంసము అయిపోతుందని ఆయన అంటున్నాడు. ఆయన భారతదేశాన్ని విభాగాలు చేయవలెననే కోరి ఆయన అవలంబించిన పద్ధతినుంచే శతాబ్దాలుగా ముడిబడిపోయిన అనేక బంధనాలు తెగిపోయి దేశము ధ్వంసము అయిపోతూఉంది అనేవిషయము ఆయన మరిచిపోతున్నాడు. జపానూ పరటాబేయడము అవసరము అయ్యేట్లయితే ఆ యా రాష్ట్రాలను విభాగము చేయడమువల్ల శేషుల సులభ సాధ్యము అవుతుంది. పరటాగా ఒక భాగమునుంచి మరొక భాగానికి పోతలసిన జనసంఖ్యయున్నూ తక్కువగా ఉంటుంది. అంతేకాదు. పరటా పోవలసిన జనాభా దూరప్రదేశము ప్రయాణము చేయవలసిన అవసరమున్నూ ఉండదు.

మైనారిటీల సమస్య

"జిన్నాకోరే పాకిస్తాన్‌లో మైనారిటీల సమస్య పరిష్కారము కాలేదు. వాయవ్య పాకిస్తాన్ అయిన సరిహద్దు రాష్ట్రము-లెలూచిస్తాన్, పంజాబు, సింధురాష్ట్రాలలో ముస్లిమేతరులు నూటికి 38.4 మంది ఉన్నారు. ప్రాచ్యపాకిస్తాన్ అయిన-బెంగాలు, అస్సాము,రాష్ట్రాలలో ముస్లిమేతరులు నూటికి 48.8 మంది ఉన్నారు. ముస్లిములు అధికముగా ఉన్న ప్రాంతాలలో నుంచి ముస్లిమేతరులు అధికముగా ఉన్న ప్రాంతాలను విడిపోక్కట్లయితే వాయవ్యభాగాన ముస్లిముదేశములో నూటికి 24.6 మంది ముస్లిమేతరులున్నూ ప్రాచ్యభాగాన ముస్లిముదేశములో నూటికి 30.5 మంది ముస్లిమేతరులున్నూ ఉంటారు. మిగతా భారతదేశములో ముస్లిములు నూటికి 13.2 మంది ఉంటారు. అందువల్ల (అవగా బెంగాలు పంజాబు రాష్ట్రాలను విడగొట్టినందువల్ల) మైనారిటీ సమస్య సులభసాధ్యము అవుతుంది..

సిఖ్కులవారి ప్రయోజనాలను గుర్తించినారు. బోధపరచుకొన్నారు. అందువల్ల వారిని ఒకరు పురికొల్పుట అవసరము లేదు. అదేవిధముగా బెంగాలులో హిందువులున్నూ పంజాబులో హిందువులున్నూ వారివారి విషయాలను గుర్తించినారా తమతమ రాష్ట్రాలను విభాగము చేయకలసిందని వారు కారణము లేకుండా కోరడములేదు. ఇటీవల ఆయా రాష్ట్రాలలో సంభవించిన సంఘటనలవల్ల మందు ఎట్లా ఉంటుందో వారు తెలుసుకొని కలిగినారు. అంగుళల వాకి మరొక మార్గాంతరము కనబడలేదు. హిందువులూ సిఖ్కులూ ఏకమై అయి తమ రాష్ట్రాన్ని విడదీయ మని నీ, లీగు మనేవిధముగా చూస్తున్నారో తమనుకూడా ఆవిధముగానే చూడవలసిందనీ తమ ప్రాంతాన్ని కోటాయించి వేయవలెననీ కోరుతూ ఉన్నారు. విభాగము చేయవలెనని జిన్నా గట్టిపట్టుతో ఉన్నాడు. విభాగముచేయవలసే సంభవించేట్లయితే ఆ విభాగము పక్రమముగానూ సంపూర్ణముగానూ జరగవలెను. ఏవిధమయిన తగాయిదాలకున్నూ అవకాశము ఉండకూడదు. సేనలనుకూడా విభాగము చేయవలెనేట్లయితే వెంటనే విభాగము చేయడము మంచిది.

మున్షీగారి సిద్ధాంతం

1 వ పేజీ తరువాయి

క్రమముసందు కూడా అనేక మార్పులు జరుగగలవు. కనుక యీ పరిమత్కార్యాన్ని క్రమణికను ఖాయమైన స్థితియాపంలో తయారుచేయుటకు ప్రస్తుతము పాధ్యము కాకున్నది. బెంగాలులోను పంజాబులోను ఇటీవల అశాంతి ప్రబలింది. అందువల్ల ఆ రెండు రాష్ట్రములను విభాగము చేయవలెనను ఆందోళన ప్రబలినది. కొలిదివారాలలోనే యీ రెండు రాష్ట్రముల విభజన స్థితాస్థితము కాగలదు అదిన్నీ గాక రాజ్యాంగ పరిమత్తులో చేరుటకు ముస్లిలీగు పార్టీవారు ఇంకా సమ్మతించుటలేదు. వారు సమ్మతించుటకు రాజ్యాంగ పరిమత్తు తన కార్యక్రమమును కొనసాగించకుండా వేచియుండకలెనని లీగు పార్టీవారి అభిప్రాయముకాదు కనుక పై రెండు సందర్భములనుబట్టి రాజ్యాంగ పరిషత్తుయొక్క వ్యవహార క్రమమును గూడా మార్చుకోవలసి యుండును.

రాజ్యాంగ విధానమును తయారుచేయుటలో యావద్భారత దేశముకు తయారుచేయవలసిన అగత్యములేదు. అఖండ భారత ప్రభుత్వముక్రిందకు వచ్చుటకై ప్రస్తుతము సమ్మతింపని ప్రాంతాలవారు కూడా కొలదికాలంలోనే వచ్చి చరవడ్డును పెక్షణోవలబట్టిన పోదులు ఖుల్లా తెచ్చుకొని ఉత్తరోత్తర అఖండ భారతీ రాజ్యాంగమునందు చేరదలుచుకొన వారిని చేర్చుకొనుటకు అవకాశములుగల రాజ్యాంగ విధానమును మనమిప్పుడు తయారు చేయవలెను. కాని ఫిబ్రవరి 20 తేదీని బ్రిటిషు గవర్నమెంటుచేసిన ప్రకటననుసరించి రాజ్యాంగ పరిమత్తు వ్యవహరించవలసి యున్నది.

యాంత్రియను ప్రభుత్వ విధానమును నిర్ణయించుటకు 15 మంది సభ్యులతో ఒక కమిటీయున్నూ, రాష్ట్రీయ ప్రభుత్వ విధానమును నిర్ణయించుటకు 25 మంది సభ్యులుగల కమిటీయున్నూ నియమింపబడవలెను అట్టి కమిటీలను నియమించుటకు ప్రెసిడెంటుకు అధికార మివ్వబడెను.

కొన్ని ప్రతినిధియను పూనాచాగారు యిలా అన్నారు

ప్రస్తుతము చీఫ్ కమీషనరుచే పరిపాలింపబడు రాష్ట్రముల సంగతికూడా ఆలోచించవలెను. ఈ విషయమై పరిశీలించుటకు పైజెప్పిన రెండు కమిటీలనుండి యిద్దరు సభ్యులను ప్రస్తుత కేంద్రప్రభుత్వ పరిపాలనలోనున్న ప్రాంతాలతరఫు ప్రతినిధి యొకడున్నూ చేరి మొత్తము ముగ్గురు సభ్యులు యీ విషయమును పరిశీలించి బూనుకొనవలెనని కోరుచున్నాను.

డా॥ పట్టాభి సీతారామయ్యగారు

భాషాప్రయుక్తరాష్ట్రముల విభజనను గూర్చి ఆలోచింపబడునని ఇదివరలో పార్టీమీటింగునందు నాకు వాగ్దానముచేయబడెను. కనుక ఆవిషయమై ఆలోచించుటకు పైజెప్పిన రెండుకమిటీలు కూడుకొనునని డా॥ పట్టాభి సీతారామయ్యగారు అడిగిరి.

డా॥ రాజేంద్రప్రసాదుగారు సమాధానము చెప్పుచు యిలా అన్నారు. ఇంతకుపూర్వం కోరబడిన రెండు విషయములన్నూ వాటికి తగిన తరుణము వచ్చినప్పుడు ఆలోచింపబడును. ప్రస్తుతము పైజెప్పిన కమిటీలు రాష్ట్రాలకు ఉండవలసిన రాజ్యాంగ విధానమునకు ఒక నమూనా తయారుచేయును

మున్షీగారు రెండు కమిటీలు ఏర్పడవలెనని ప్రతిపాదించిన తీర్మానము ఆమోదింపబడెను తిరిగి రేపుదయము 9 గంటల సభ సమావేశమును

మున్షీగారి నివేదిక

రాజ్యాంగ పరిమత్తుయొక్క కార్యాక్రమతీర్మానగూర్చిన నివేదికను పరిమత్సభకు మున్షీగారు యిలా నివేదించిరి

ఫిబ్రవరి 20 తేదీ బ్రిటిష్ గవర్నమెంటువారు చేసిన ప్రకటనమూలంగా యీ రాజ్యాంగ పరిమత్తుయొక్క వ్యవహారము త్వరగా ముగ

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.

స్థాపితము : 1923. హెడ్డాఫీసు : మచిలీపట్టణము.

మద్రాసు, సికింద్రాబాదు, ఉత్తరసర్కారులం దంతటను ఆఫీసులు గలవు.

సీజన్ డిపాజిట్లు

3 నెలలకు, అటుపైన 2½% వంతున తీసుకొనబడును

రు 10,000/-లు అంతకుపైన మిత్తములు 4 మరియు 5 నెలల కాలపరిమితికి 3% వంతున అంగీకరింపబడును.

30-9-1947 తేది తరువాత యే డిపాజిటు నిలువ వుండనీయబడదు.

వారణాశి కృష్ణమూర్తి,
ఎం. ఎ., బి. కాం. ఎల్. ఎల్. బి., సి. ఎ. ఐ. ఐ. బి.,
జనరల్ మేనేజరు.

ఎం. కె. త్యాగరాజ భాగవతరు

తాను విశదమైన సందర్శనమును పురస్కరించుకొని, తనకు అభినందన సందేశముల పంపిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వందనము లర్పించుచు, అందరికి వ్యక్తిగతముగా సమాధాన మీజాలనందులకు చింతిల్లుచున్నారు.

శ్రీ ద్వారకా తిరుమల వెంకటాచలస్వామివారి వైశాఖ కళ్యాణ మహోత్సవములు

పశ్చిమగోదావరిజిలా ఏలూరుతాలూకా ద్వారకా తిరుమల గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంకటాచలస్వామివారి వైశాఖ కళ్యాణమహోత్సవములు 30-4-47 తేదీ నుండి 7-5-47 తేదివరకు యీక్రింద తెలియచేయబడిన కార్యక్రమము ప్రకారము మహావైభవముగా జరుపబడును గాన భక్తులెల్లరు విచ్చేసి శ్రీ స్వామివారి అనుగ్రహపాత్రులగుటకు కోరబడుచున్నారు. శ్రీ స్వామివారి దివ్యతేజోరథములు అలంకరించబడును.

30-4-47 పెండ్లి కుమారునిచేయుట
1-5-47 ధ్వజారోహణ
2-5-47 చండి హోమవాహనం
3-5-47 'పాండవోద్యోగ విజయములు' శ్రీ కృష్ణ: శ్రీ రెండుచింతల సత్యనారాయణమూర్తిగారు, అర్జున- మీరెళ్ల కామేశ్వరరావుగారు, ధర్మరాజు- పల్లా అచ్యుతశాస్త్రిగారు.
పొన్నవాహనం - సాయంత్రం 4 నుండి 8 వరకు.
4-5-47 సాయంత్రం 4 నుండి 5 వరకు-భాగవతములు-చిలి వారబాళి కామాక్షమ్మ ఏలూరు
" 5 నుండి 8 వరకు - పాటకచ్చేరి - చిలి బాలసుబ్రహ్మణ్యేశ్వర్, రాజమండ్రి
రాత్రి 9 నుండి - కల్యాణం-వెండి గరుడివాహనము.
5-5-47 సాయంత్రం 4 నుండి 5 వరకు - భాగవతములు - శ్రీ నండూరి నర్సింహాచార్యులు, రాజమండ్రి.
" 5 నుండి 8 వరకు రథోత్సవము
రాత్రి 9 నుండి హరిబాధ డాన్సు- శ్రీ మరింగంటి హరినాథాచార్యులు, రాజమండ్రి.
6-5-47 సాయంత్రం 4 నుండి 8 వరకు - 'సుభద్రాపరిణయం' హరికథ - శ్రీ పెంటపాడు సర్వేశ్వరరావు భాగవతార్, ఉంగుటూరు.
7-5-47 శ్రీ పుష్పయాగోత్సవం.

మాదిరెడ్డి మాధవరావు, బి ఏ
మేనేజరు,
వి. టి దేవస్థానం, ద్వారకా తిరుమల.

శ్రీ శ్రీ రాజాకమదన వెంకటరామారావు బహద్దర్ జమీందారుగారు,
ధర్మకర్త

చూడండి · ఎంత అందముగా నున్నది!
వినండి ఎంత మధురముగా నున్నది!



యుద్ధానంతరపు క్రొత్త రకము అల్ట్రా రేడియో అన్నివిధాలా ఆధునికమైనది. మీయిండ్లో నుండదగినపెట్టు

ULTRA
అల్ట్రా రేడియో

కేవలం ఒకపెట్టుమాత్రంగాను గాప్పు వర్తిన

పోత పిస్త్రిబ్యూటరులు :
AMDALY అమ్దాలీ లిమిటెడ్, కెనడాబిల్డింగు, హారన్‌బీరోడ్డు, బొంబాయి
ASN బ్రాంచీలు —మదరాసు, ఢిల్లీ, కలకత్తా. 296/7

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు ఒక్క సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమున కంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదో ఒక పువ్వుయొక్క పేరు వ్రాసి పంపండి. అంతే. ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమువుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవళంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకాగ్రహ చేరినతేదీ లగాయతూ వచ్చే సంవత్సరంలోపల ఘటిల్లేవాటిని వివరంగా అనగా మాసక్రమముగా సర్వఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షలవనే తెలుస్తుంది మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ. ఇది తప్పని బుజువుచేస్తే ఇచ్చినకిమ్మతు నబ్బు వాపసుచేస్తాం 4 (2 31)

BHRIGU SANGTHA JOTISHASHRAM,
(A P. M) Phagwara (Punjab)

ప్రకాశం ప్రభుత్వ పతన హేతువు

శ్రీదేవులకూర్మయ్యప్రసంగం

విజయవాడ, ఏప్రిల్ 28 "ప్రకాశం పంతులుగారి మంత్రివర్గంలో ఉన్నంత కాలము నేను కృతజ్ఞతతోనే వున్నాను విశ్వాసపాత్రుడ్ని తీర్మానం విషయం చర్చించేందుకు జరిగిన పార్టీమీటింగుకు క్రితంరోజున నేను రాజీనామా ఇవ్వడానికి కారణం పంతులుగారు వహించిన వైఖరే ఈ తీర్మానం విషయం చర్చకు రాకుండానే మనంగౌరవంగా రాజీనామా ఇచ్చేసిద్దామని నాతోటి మంత్రులూ, నేనూ అభిప్రాయపడి, ఆసంగతి పంతులుగారికి విన్నవించాము. మీమీద అవిశ్వాస ప్రకటన అంటే మీమీద అవిశ్వాస ప్రకటనే. అందరం రాజీనామాఇచ్చేద్దాం అని మేము పంతులుగారికి చెప్పాము కాని వారందుకు అంగీకరించలేదు. తీర్మానం ప్రవేశపెట్ట నివ్వనన్నారు. పంతులుగారు ఆసభ మమ్మల్ని అంటే మంత్రివర్గాన్ని పిలిచి ఈ విషయమై ఏమీ సంప్రతించకపోయినా మేమే పూనుకొని సలహా ఇచ్చాము వారు వినలేదు. విన్నట్లయితే వారే తిరిగి జాయకులయ్యేవారు అంచేత మా గౌరవం కాపాడుకోనేందుకు రాజీనామాలిచ్చాము తర్వాత జరిగిన పార్టీ మీటింగులో ఈ విధంగా రాజీనామా లిచ్చినవా రెవరూ ఓటింగులో పాల్గొనలేదు ప్రకాశంపంతులుగారంటే నాకు అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ, విశ్వాసం భక్తి వున్నాయి" అని హరిజనోద్ధరణ, ఫిషరీస్ శాఖామంత్రి గా. శ్రీ దేవుల కూర్మయ్యగారు ఈ రోజున ఇక్కడ పట్టణ కాంగ్రెస్ వర్కర్లూ, యువజన కాంగ్రెస్ వర్కర్లూ వేసిన ప్రశ్న పరంపరకు ప్రత్యుత్తరమిస్తూ అన్నారు

శ్రీ కూర్మయ్యగారు నేడు కైకలూరిలో జరుగనున్న కృష్ణాజిల్లా ఆంధ్ర మహాజనసభకు వెడుతూ ఇక్కడకు వచ్చారు పట్టణ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు కార్యదర్శులు మూడెడ్ల రామారావు, పాట్లూరి సత్యనారాయణగార్లూ, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు కె సూర్యరావు మొదలైన ఉద్యోగబృందము, అట్లూరి ధర్మారావుగారూ మొదలైన కాంగ్రెసేతరులూ మంత్రిగారికి స్నేహపూర్వక స్వాగతమిచ్చారు

మంత్రిగారిని స్టేషన్ నుంచి ట్రాన్సిట్ బంగళాకు తీసుకువెళ్లారు చాలామంది యువకులూ ప్రజలూ ప్రతిమలునాదాలు చేసుకొంటూ బంగళాకు వెళ్లారు మంత్రిగారు యువకుల సందేహాలను తీర్చడానికి తాము సంసిద్ధులమేనని, ప్రశ్నలు వేస్తే జవాబు చెప్తామనీ అన్నారు. మంత్రిగారు కాంగ్రెస్‌వారైయుండి కాంగ్రెసేతరుల ఆతిథ్యం స్వీకరించుటకు సిద్ధపడ్డారనీ, ఇది కాంగ్రెస్ వర్కర్లకు తలవంపులు కల్గించే విషయమనీ, ఇది ఎందుకు జరిగిందో తెలియచేసి, కాంగ్రెస్ గౌరవానికి భంగంకాని పూర్వ పద్ధతులు అనుసరించాలనీ పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు మూడెడ్ల రామారావు గారు విన్నవించారు దానికి సమాధానంగా మంత్రిగారు పట్టణకాంగ్రెస్‌వారు తనకు వ్యతిరేకులని కొందరు చెప్పారనీ, అందుకల్ల తాము ఇతరుల ఆతిథ్యం స్వీకరించడానికి సిద్ధపడ్డారనీ, అది పొరపాటున జరిగిందనీ, ఇక కార్యక్రమమంతా కాంగ్రెస్‌కమిటీ ఆధ్వర్యాన జరుగుతుందనీ, అన్నారు

ప్రకాశం పంతులుగారి ప్రధానిత్వం, అవిశ్వాసతీర్మానం, కొత్తప్రభుత్వ ఏర్పాటు మొదలైనవాటినిగురించి చెపుతూ, పంతులుగారికి ఆంధ్రదేశంలో ప్రజాబలం నూటికి నూగపాళ్లున్నప్పటికీ, మొత్తం రాష్ట్రంలో తక్కువన్నారు. శాసనసభ కాంగ్రెస్‌పక్షం 193 మందిలో 77 మంది ఆంధ్రులనీ, అంచేత ఇతరులకున్న ఒలమంకు లేదనీ అన్నారు

సెక్రటేరియట్‌లో వైద్యసహాయం

మదరాసు, ఏప్రిల్ 30 సెక్రటేరియట్‌లో నుండే వారికి వైద్యసహాయమునకై ఒక డాక్టరును నియమించితత్సంబంధమైన ఏర్పాటు చేయవలెనని శ్రీ యం బాపినీడు గారు ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఏ బి. షెట్టిగారికి యీదినం విన్నవించిరి ఈవిషయంలో త్వరలో తగుఏర్పాట్లు జరుగవచ్చునని తెలుస్తున్నది.

చేనేత మజూరీ

మద్రాసుప్రభుత్వంవారు నిర్ణయించిన చేనేత మజూరీ చాలా తక్కువగా ఉందనీ, ఇంగువల్ల పరిశ్రమే దెబ్బతిని పోతుందనీ వస్త్రోత్పత్తి చాలా తక్కువ అయిపోతుందని లోత్తరమూడి చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు పడమ శివన్నారాయణగారు వ్రాస్తున్నారు.

పశ్చిమగోదావరిజిల్లా చేనేతకాంగ్రెస్ అధ్యక్షులు / చింతా వీరభద్రరావుగారు ఇప్పటి మజూరీలను వెంటనే రద్దుచేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుచూ ఒక ప్రకటన చేశారు

ఇండియాకు రావలెనని డీవెలరా వాంఛ

రాయబారుల నియామక సూచన

డబ్లిన్, ఏప్రిల్ 29 "భారతదేశాన్ని చూడవలెనని గాఢంగా వాంఛిస్తున్నాను" అని ఐర్లండుప్రధాని డీవెలరా భారతీయ విద్యార్థులు కొందరు దర్శింపగా తెలియజేశాడు పరిస్థితులను పరిశీలిస్తున్నానని, భారతదేశం, ఐర్లండు రాయబారులను నియమించుకో వచ్చునని కూడా డీ వెలరా అన్నాడు

ఐక్యమహారాష్ట్ర ఉద్యమం

శంకరరావుదేవుగారి విజ్ఞప్తి

ఢిల్లీ, ఏప్రిలు 30 మహారాష్ట్రభాష మాట్లాడు ప్రజలు ఉన్నటువంటి ప్రాంతములోని ప్రజలు (నాగపూరు మొదలుకొని గోవావరకును) ఐక్యమహారాష్ట్రోద్యమములో సభ్యులుగా చేరవలెనని కోరుచు ఐక్యమహారాష్ట్రి మహాసభ ప్రెసిడెంటగు శంకరరావుదేవుగారు విజ్ఞప్తిని ప్రకటించిరి. ప్రస్తుతము 1800 మంది సభ్యులు చేరియున్నారు రాబోవు 3 మాసాలలో మొత్తము లక్షమంది సభ్యులను చేర్చుటకు శంకరరావుదేవుగారు నిశ్చయించిరి

వీరారు పరగణా మహారాష్ట్రములో చేరవలసిన భాగమైయున్నది. దీనిని నైజాము తిరిగి తన సంస్థానములో చేర్చవలెనని కోరుట అసహజముగా నున్నది. ఇప్పుడు ప్రజలకు అధికార స్వాతంత్ర్యములు యివ్వబడుచున్నవి ఈసమయంలో దానిని తన ఏలుబడిక్రింద చేర్చవలెననుట అసహజము మహారాష్ట్రమునకు వీరారు పరగణా గుండెకాయవంటిది, అది నైజాములో చేరితయెడల మహారాష్ట్రమునకు తీరని నష్టము కలుగును. వీరారు లేకుండా ఐయిక్యమహారాష్ట్రము అసంభవము.

రాజ్యాంగపరిషత్తు : సంస్థానాల ప్రతినిధులు

రాజేంద్రప్రసాదుగారి ప్రకటన

ఢిల్లీ, ఏప్రిలు 30 రాజ్యాంగపరిషత్తుయొక్క పౌరధర్మకమిటీలో కాంగ్రెసు సంస్థానానికి చెందిన పి గోవిందమీనన్ గారినీ, జోధ్పూరు సంస్థానానికి చెందిన ఎ యస్. వెంకటాచారిగారిని స్వదేశ సంస్థానాల ప్రతినిధులుగా నియమించడమైనదని నేడు రాజ్యాంగపరిషత్తులో పరిషదధ్యక్షులైన డా॥ రాజేంద్రప్రసాదుగారు చెల్లడించిరి.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసభ

ఢిల్లీ, ఏప్రిలు 30 కాంగ్రెసు వర్కింగుకమిటీ రేపు మే 1 వ తేది సాయంకాలము 8 గంటలకు భంగీగూడెమునందు సమావేశమగును

పంజాబ్ శాంతిరక్షణకు రౌండ్ టేబిల్ సమావేశం

లీగ్ కార్యదర్శి ప్రతిపాదన

లాహోర్, ఏప్రిల్ 29 పంజాబు రాష్ట్రంలో శాంతి నెలకొల్పి ప్రజలలో విశ్వాససామరస్యాలను పెంపుటించుటకు రాష్ట్రంలోని ముఖ్య మతాలవారు రౌండ్ టేబిల్ సమావేశం జరపాలని నేడు పంజాబ్ ముస్లింలీగ్ కార్యదర్శి మియాముంతాజ్ దౌలతానా ఒక ప్రకటన చేశాడు అన్ని పక్షాలవారూ కలసి శాంతి స్థాపన నిమిత్తం కార్యాచరణము నిర్ణయించాలన్నారు

దోషులు ఎక్కడన్నప్పటికీ వారిని వెంటాడిపట్టుకొని శిక్షించడానికీ, నిర్దోషులను కాపాడడానికీ అందరూ కలిసి కృషిచేయాలన్నారు

రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్ పార్టీ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 రాజ్యాంగపరిషత్తులోని కాంగ్రెస్ పక్షం నేడు సాయంకాలం సమావేశమై ప్రాథమికస్వత్వాలపై తాత్కాలిక నివేదికలోని నాలుగు తీర్మానములనుగురించీ, పదవరాదనుగురించీ మూడు గంటలసేపు చర్చించిరి.

బి. అండ్ సి. మిల్సు పనివారిసమ్మె

అక్రమ సమ్మెగా ప్రభుత్వ ప్రకటన

మదరాసు, ఏప్రిల్ 30 మదరాసు ప్రభుత్వము యీ క్రింగివిధంగా ప్రకటిస్తున్నది

బి అండ్ సి. మిల్లు పనివారి సమ్మె పరిష్కారమునకై మదరాసు కార్మిక సంఘం తరఫున చేసిన సూచనలను ప్రభుత్వము నిరాకరించినట్లు పత్రికలలో కొన్ని ప్రకటనలు పడినవి ఆ ప్రకటనలు నిజమైన స్థితిని తెలుపుటలేదు పనివారు సమ్మెను మాని, విచారణ కోర్టుకు సమ్మతిస్తే అంతోనీపిళ్లను విడుదలచేయుటకు ప్రభుత్వం సిద్ధంగానున్నదని యూనియను ప్రతినిధులకు ప్రభుత్వం తెలిపినది ఈ సూచనలను అంతోనీపిళ్ల గారితో చర్చించాలని శ్రీ సూర్యప్రకాశరావు, శ్రీ టి విశ్వనాథనందర మొదలగు గార్లు కోరినందున శ్రీ అంతోనిపిళ్లను చూచుటకు వారికి వసతులు యివ్వబడెను. తదనంతరం శ్రీ సూర్యప్రకాశరావుగారు సమ్మె మానివేయటానికి ముందు యీక్రింది మరతులను ఒప్పుకోవలసినదని ప్రభుత్వానికి తెలిపిరి (1) విచారణకర్తనుకూర్తగా నియమించవలెను (2) ఎన్ని నెలల బోనసు యివ్వవలెనో విషయము విచారణకోర్టు నిర్ణయించేలాగా కొంత తాత్కాలిక బోనసును ప్రభుత్వంగాని మూడో పార్టీ వారెవరేగాని నిర్ణయించి ప్రకటించవలెను. (3) ప్రతి పాయింటుకు 4 అణాల చొప్పున కటువు భత్యం యిచ్చుటకు అంగీకరించవలెను (4) 1942 సం॥లో బర్తరపు అయిన 52 పనివారిని తిరిగి పరిలో చేర్చవలెను. (5) ప్రాసిక్యూషన్లను ఉపసంహరించి అరెస్టు అయియున్నవారిని వదలివేయవలెను (6) సమ్మెకాలపు జీతంవిషయమై నిర్ణయం జరపవలెను. (7) సమ్మెలో పాల్గొన్నవారియెడల నిష్కారణచర్య తీసుకోరాదు.

విచారణకోర్టు యీవిషయా లన్నిటిని విచారణ చేసువలసియున్నదనియు ప్రభుత్వంగాని యితరులుగాని ముందుగా ఎట్టి నిర్ణయాలను ప్రత్యేకంగా చేయుటకు వీల్లేదనియు యూనియను ప్రతినిధులైన శ్రీసూర్యప్రకాశరావుకు ప్రభుత్వం తెలిపినది. శ్రీరావుగారు ఆ విషయమును కార్మికులకు తెలిపి వారిఅభిప్రాయం తెలుపునట్లు చెప్పిరి. అటుతరువాత వార్తయూనియను తెలిపిన మరతుల కూర్చవీల్లేదని తెలియజేసిరి. కార్మిక యూనియను అధికారులు, మిల్లుయజమానులతో సరాసరి రాయబారాలుచేసి తగాదాలు పరిష్కరించుకోడం సాధ్యంకానందున విచారణకోర్టు నియమించవలసిన అవసరం ఏర్పడింది. విచారణకోర్టు నియమించిన తరువాతకూడా సమ్మెసాగుచున్నందున 1946 సంవత్సరమున కేంద్రప్రభుత్వం జారీ చేసిన దేశరక్షణ నిబంధనలక్రింద పైసమ్మె అక్రమసమ్మె యగుచున్నది.

మద్రాసు ప్రధానికి ట్రాట్‌స్కీ అనుచరుల ఆక్షేపణ

లండన్, ఏప్రిల్ 29 మద్రాసురాష్ట్రములో ట్రేడ్ యూనియనిస్టులను అరెస్టు చేసి కార్మికులపై దౌర్జన్యవిధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్నందుకు బ్రిటిష్ రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీవారు ట్రాట్‌స్కీ అనుచరులు మద్రాసుప్రధానికి పండిట్ నెహ్రూకు తమ ఆక్షేపణను తెలియజేశారు

లీగ్ ఉద్యమ ఫలితంగా

సరిహద్దురాష్ట్రంలో నష్టం

పెషావరు, ఏప్రిల్ 29 "ముస్లింలీగ్ వారు ప్రారంభించిన ఉద్యమం ఫలితంగా సరిహద్దురాష్ట్రంలో షుమారు 400 మంది మరణించారు. 150 మంది కత్తిపోట్లకు గురిఅయినారు. 800 మంది బలవంతంగా అన్యమతంలో చేర్చబడినారు. 1600 ఇళ్లు దుకాణాలు దగ్ధమైపోయినవి. 50 ఆరాధనామందిరాలు ధ్వంసమైనవి."అని సరిహద్దు ప్రభుత్వ ఇన్ఫర్మేషను మంత్రి మెహల్చింద్ ఖన్నాగారు చెప్పారు డేరా ఇస్మాయిల్ ఖాన్ జెయిల్లోనే ఒక బైదీని బలవంతపెట్టి ముస్లిం మతంలో చేర్చారు అని కూడా ఖన్నాగారు ప్రకటించారు" సరిహద్దులోని లీగ్ ఉద్యమాన్ని రెండుదశలుగా విభజించవచ్చు. ముస్లిం నేషనల్‌గార్డ్సు లీగార్ పెల్లి తిరిగి రావడంలో రెండవదశ ప్రారంభం అయింది వీరు అక్కడక్కడ మనిషిపుర్రెలు, చించివేయబడిన కొరాన్ గ్రంథాలు తీసుకువచ్చి సరిహద్దురాష్ట్రంలో ప్రదర్శనాలు జరిపారు లీగర్ ఆత్యాచారాలకు సరిహద్దు రాష్ట్రంలో శాస్తి చెప్తామన్నారు. రక్తానికి రక్తం పుచ్చుకుంటామన్నారు. ఈ లీగ్ ఉద్యమం ప్రస్తుత మంత్రివర్గంపై సాగింపబడుతున్నదని అంటారు అయితే రాష్ట్రంలో ఉన్న ముస్లింలను వీరెవ్వరూ ముట్టరు నష్టపడేవారు రందరూ అన్యమతస్థులే"అనికూడా ఖన్నాగారువివరించారు.

వేలము

ఆదివారము (4-5 47) ఉదయము 8 గంటలకు రాజమండ్రి ఇన్నీసుపేట రేవులో ఇంజన్లతో ఉన్న లాంచీలు బహిరంగపు వేలములో అమ్మబడును వివరములకు మోటు ఇండస్ట్రీస్ లిమిటెడ్, రాజమండ్రి, అని వ్రాయండి.

టెండరు

మద్రాసు సెంట్రల్ స్టేషను చుట్టునున్న రోడ్లను టెల్ క్రిటింగు చేయుటకు 1947-వ సంవత్సరము మే 30-వ తారీఖు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలవరకు ఎమ్ & ఎస్. ఎమ్. రైల్వే డిస్ట్రిక్టు ఇంజనీరు, రాయపురము వారివలన టెండర్లు తీసుకొనబడును. పెట్టు 1-కి రు 10/- లు చెల్లించి దరఖాస్తు చేసినవో, టెండరు ఫారములు, ఇతర డాక్యుమెంట్లు యివ్వబడును.

టెండరు 1-కి సరాసరి సొమ్ము రు 500/- లు ముందుగా చెల్లించవలెను.

పని విలువ సుమారు రు 45,000/-లు.

పురుషుల రిస్టు వాచీలు

(పరిమితమైన స్టాకు)

గొప్ప పనితనము లివర్ మెకానిజము పూర్తిగ రాళ్ల పొదగబడినవి బొమ్మలోకంటె అందముగ నుండును ప్రతి 3 ఎళ్ల గ్యారంటీ

	నెం 175
	పసుపు లేక రెక్టాంగులర్ లేక టాన్యూ
బ్రైట్ క్రోమియం కేసు	రూ 38
మంచిరకం 4 రాళ్లు	రూ 42
శ్రేష్ఠమైనది 7 రాళ్లు	రూ 46
రోల్డ్‌గోల్డ్ 4 రాళ్లు 10 ఏళ్ల వారంటీ	రూ 58
" 7 రాళ్లు	రూ 62
15 రాళ్ల క్రోమియం కేసు	రూ 68
15 రాళ్ల రోల్డ్‌గోల్డు	రూ 85
15 రాళ్ల రోల్డ్‌గోల్డు పేరిరకము	రూ 96

YOUNG INDIA WATCH CO,
Post Box No 6744, Calcutta



పూవు మీ అదృష్టమును తెలుపగలదు.

జ్యోతిశ్శాస్త్రము. అందకార జగత్తుకు సూర్యునివంటిది నిత్యమునూరుచున్న యీ జగత్తునందు మీ భవిష్యత్తును తెలిసికొనగోరినచో, మీరు మిక్కిలిగా ప్రేమించెడి పూవు పేరును మీ పూర్తి అడ్రెసు కార్డుమీద వ్రాసిపంపుడు. మేము, వచ్చే 12 నెలలో మీరు సంపాదించెడు పరితములను అనగా మీ లాభము, నష్టములు, ఉద్యోగము - వ్యాపారము, ఐదిరీదు, భార్య - పిల్లలు - ఆరోగ్యము - వివాహము, వ్యవహారపుచిక్కులు, పరీక్షవిజయము లాటరీ, మున్నగునవి నెలలవారీగా రూ 1-4-0 కు మాత్రమే - తెలుపగలము దుష్టగ్రహబాధలు తొలగు నుపాయములనుగూడ తెలుపగలము. మీ పరితములు సరిగా లేకపోతే మీ సొమ్మును రెట్టింపుచేసి చేయబడును అబద్ధమని బుజువుచేసినవారికి రూ 100. చెల్లించుటకు పూచీయిచ్చుచున్నాము దయచేసి మీ చిరునామాను ఆంగ్లములో వ్రాయుడు 6 (2-72)

Prof. BENGAL MESMERISM HOUSE (A.P M.) HOSHIARPUR.

శ్రీ ఆనందభవన్

నెం. 16, ఆదియప్ప నాయకన్ వీధి, జి. టి మద్రాసు.

కాఫీ & భోజన హోటల్

పరిశుభ్రమై-దివ్యమైన-బహురుచిగల-భోజనము పెట్టబడును.
ఉ॥ 9-30 నుండి మ॥ 2-30 వరకు సా॥ 6 నుండి రా॥ 9-30 వరకు
రుచిగల మిరాయి-దివ్యమైన కాఫీ-ఫలహారములు దొరుకును. స్త్రీలకు ప్రత్యేకస్థలము
టి పార్టీలకు సప్లయి చేయబడును.

ఎ. వి. నిలయంవారి "లుకోరియా క్యూర్"

స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్యవతులనుగను, సంతానవతులనుగను చేయుటలో సాటిలేని దివ్యౌషధము.
90 మాత్రల ప్యాకెట్టు రు. 2-8-0. - ప్యాకింగ్ పోస్టేజి అదనం.

ఆయుర్వేద వైద్యనిలయం,

రామాశాయుడుపేట, — మచిలీపట్నం.
భవానీ మెడికల్‌స్టోర్సు — రాజమండ్రి
శివరాం & సన్సు — మచిలీపట్నం.
అన్ని మందులషాపులలో దొరకును.

ఆంధ్రరహట్ 60 అడుగుల లోతువరకు బావులలో నుండి నీరు తోడుము



ఇతిష్టమైన పని సులభం! పొదుపు మన్నిక!

చక్కనివినియోగము! ఖర్చులేని ఎడతెగని పరపరమైన ధర!!!

జరీలు వ్యవసాయదారులకు పరిశ్రమకారులకును, ఏమస్తకారులకును, పొగాకుకారులకును తుంటలోతు బావులలోనుంచి తైలము సులభముగా నీరుతోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే బాగా అనుకూలమైనదనీ అయియున్నది అనాయాసముగాను, నిరపాయముగాను రెండెడ్లగాని, తన్నుకోడలగాని పనియేయవలసిన మూడు మోటారు నీరు సులభముగా తోడవచ్చును రహట్‌ను వినియోగించు విధానము ఇతరులకు ఇవ్వబడ్డ ఏమిన్నికాపీ పామునుకు దూరపత్రి అతిప్రసిద్ధి గా ఆంగ్లర్చురోను పాంపింగులోను తయారుచేయబడినది. కాంట్రాక్టరులకు ఇవ్వబడును అనవసరమగు ఆంధ్ర రహట్ 4 పైకంలో తయారుచేయబడును 1½ 2, 3, 4 కొలతలు కొట్టెడలు అని రోలుమట్టి ఆకృతిలోనుండును బాలుగులకల్ల దుంతంతో రోడు నాలుగుకొలాం నీళ్ల రెండు తుంతులు తోడి వచ్చును మూడు పాస్కరణ.

మైసూరు మెషినరీ మాన్యుఫాక్చరింగు వర్క్సు, కెజవాడ.
ఆంధ్ర ఇంజనీరింగు కంపెనీ, ఇంజనీర్సు, కెజవాడ.
సుబ్బరాజు, సుసేజరు, వై. ఎం. కె సన్సు, పాత్రుడోడు, కెజవా

Edited, Printed & Published by S Sambhu Prasad at the AndhraPatrika Press, No. 7, Thambu Chett/ Street, G T. Madras